ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -5 పేజీలు - 8 వెల - 03/- బుధవారం 29 ఏప్రిల్ 2026




# గ్రోత్ ఇంజిన్‌గా గూగుల్

**గూగుల్ ..ఎపికి గేమ్ ఛేంజర్**

**దేశానికి ఎపి డేటా గేట్‌వేగా నిలుస్తుంది**

**2028 నాటికి గూగుల్ సెంటర్ పూర్తి**

**ఎంఓయూలతోనే కాదు..వాటిని ముందుకు తీసుకెళ్తున్నాం**


**గూగుల్ సెంటర్‌కు శంకుస్థాపనలో సిఎం చంద్రబాబు**

**విశాఖపట్నం, ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.**
గూగుల్ రాక.. విశాఖకే కాదు.. ఏపీకి ఒక గేమ్ ఛేంజర్ అని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీ చరిత్రలో మరచిపోలేని రోజు ఇదన్నారు. భారతదేశానికి ఏపీ..అంతర్జాతీయ డేటా గేట్‌వేగా నిలుస్తుంది. విశాఖలోని తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం**మిగతా 2లో...**

## గూగుల్ తో మారనున్న విశాఖ ముఖచిత్రం

### సరికొత్త చరిత్రకు నాంది పలికాం

**గూగుల్ సెటంర్ కార్యక్రమంలో లోకేశ్**



డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీలో ప్రయోజనాలు చూపిస్తున్నామని పేర్కొన్నారు. మంగళవారం తర్లువాడలో రూ. 1.35 లక్షల కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు సీఎం చంద్రబాబు భూమిపూజ**మిగతా 2లో...**

## నేడు పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు

### రెండోదశలో 142 స్థానాలకు పోలింగ్

**ఓటరు చేతిలో 1,448 మంది అభ్యర్థుల భవితవ్యం**

**మే 4న తుది ఫలితాలు**



**కోల్‌కతా : ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.**
పశ్చిమబెంగాల్‌లో బుధవారం రెండోదశ పోలింగ్ జరగనున్నది. ఏడు జిల్లాల పరిధిలోని 142 నియోజకవర్గాల్లో ఉన్న సుమారు 3.21 కోట్ల మంది ఓటర్లు 1,448 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్ణయించనున్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు మే 4న జరుగుతుంది. మొదటి దశ పోలింగ్‌లో 90 శాతానికి పైగా ఓటింగ్ నమోదై రికార్డు సృష్టించింది.**మిగతా 2లో...**

## తెలంగాణ పోలీస్ సారథి సీవీ ఆనంద్

**నూతన డీజీపీగా నియామకం**

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**30న ప్రస్తుత డీజీపీ శివధర్‌రెడ్డి ఉద్యోగ విరమణ**

**అదే రోజు లేదా మే1న ఆనంద్ బాధ్యతల స్వీకరణ!**




**హైదరాబాద్ ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.**
తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగానికి కొత్త డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం జీఓ ఆర్టీ నం.553 జారీ చేసింది. ప్రస్తుతం హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీగా**మిగతా 2లో...**

## ఇంధన భయం..

**ధరలు పెరుగుతాయనే ఆందోళన, కొరత భయాలు..**

**పెట్రోల్ బంకుల వద్ద కిలోమీటర్ల క్యూ**

**వివిధ రాష్ట్రాల్లోని ఎన్నికల తర్వాత ధరలు పెరుగుతాయనే ఆందోళన**

**పలు పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు**

**సైబరాబాద్ పోలీస్ పెట్రోల్ బంకు వద్ద బారులు తీరిన కార్లు**

**హైదరాబాద్ ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.**
వివిధ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు పూర్తవుతుండటంతో ఇంధన ధరలు పెరుగుతాయనే ఆందోళనతో పాటు పెట్రోల్, డీజిల్ కొరత భయాలతో హైదరాబాద్ నగరంలో వాహనదారులు పెట్రోల్ బంకుల వద్ద వరుస **2లో...**



## 70 నిముషాల్లోనే ప్రయాణం

### అమరావతి - హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్

**చంద్రబాబు విజినరీ లీడర్ -కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్**

**విశాఖపట్నం, ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.**
చంద్రబాబు నేతృత్వంలో విశాఖపట్నం త్వరలోనే ఐటీపట్నం కాబోతోందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. అమరావతి – హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య 70 నిమిషాల్లో, చెన్నై నుంచి అమరావతికి 112 నిమిషాల్లో ప్రయాణం సాధ్యమవుతుందని వివరించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల 08 నిమిషాల్లో ప్రయాణం చేయవచ్చన్నారు.**మిగతా 2లో...**



## జూన్ 1 నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్

**విశాఖలో రైల్వే జోన్ తాత్కాలిక కార్యాలయాన్ని సందర్శించిన చంద్రబాబు, అశ్వినీ వైష్ణవ్**

**ఏపీలో రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ఉన్నతాధికారులతో సమీక్ష**

**2026 జూన్ 1 నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభించాలని విజ్ఞప్తి**

**కొత్త జోన్‌లో అరకు-కొత్తవలస, కర్నూలు-డోన్ సెక్షన్లను విలీనం చేయాలని సూచన**




## ఇరాన్ శాంతి ప్రతిపాదనలకు రష్యా మధ్యవర్తిత్వం



**చర్చలపై ఇరాన్ సమాలోచనలు**

**అగమ్యగోచరంగా అమెరికా పరిస్థితి**

**ముందుకెళ్తే చైనా..వెనక్కొస్తే ఇరాన్**

**యుద్ధంలో ఇరుక్కున్న ట్రంప్**

**ఒపెక్, ఒపెక్ ప్లస్‌కు యూఏఈ గుడ్‌బై**

**టెహ్రాన్/వాషింగ్టన్ : ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.**
రష్యా అందిస్తున్న మద్దతుకు, సంఘీభావానికి ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ కృతజ్ఞతలు తెలిపారు. అరాగ్చీ సోమవారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమైన విషయం తెలిసిందే. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలను నివారించే విషయంలో **మిగతా 2లో...**

## భావితరాల కోసమే ఫ్యూచర్ సిటీ

**మరో సింగపూర్‌ను సృష్టిస్తాం..**

**ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తాం**

**నిరుద్యోగ యువతకు**

**ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం**

**ఫ్యూచర్‌సిటీలో కలపమని సమీప గ్రామాల నుంచి వినతులు వస్తున్నాయి**

**పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి శంకుస్థాపనలో సీఎం రేవంత్‌రెడ్డి**

**20మంది మావోయిస్టులకు టూరిస్ట్‌గైడ్‌లుగా నియామకపత్రాలు**



**కందుకూరు ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.**
భవిష్యత్ తరాల కోసమే ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. దీన్ని మరో సింగపూర్‌గా తీర్చి దిద్ది, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టిస్తామన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను అమలు చేస్తుందని స్పష్టంచేశారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్ రెవెన్యూ పరిధిలో ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ భవనానికి **మిగతా 2లో...**

# గ్రోత్ ఇంజిన్‌గా గూగుల్



**,మొదటిపేజీ తరువాయి**

గూగుల్‌కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. గూగుల్ ఏఐ డేటా సెంటర్.. ఏపీ టెక్నాలజీతోపాటు దేశానికే గ్రోత్ ఇంజిన్‌గా మారుతుందన్నారు. టెక్నాలజీ హబ్‌కు భవిష్యత్‌లో తుర్లవాడ పేరు మార్మోగుతుందన్నారు. టెక్నాలజీలో ఏపీ సగర్వంగా తలెత్తుకొని నిలబడుతుంది. కొత్త ఆవిష్కరణలకు ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ స్వాగతం పలుకుతుంది. ఏఐ డేటా సెంటర్ ఒక గిగావాట్ సామర్థ్యంతో పని చేస్తుంది. సెర్చ్ ఇంజిన్‌గా మొదలైన గూగుల్.. ఇప్పుడు భారత్ గ్రోత్ ఇంజిన్‌గా మారబోతోంది. ప్రముఖ సంస్థలు విశాఖలో పెట్టుబడులకు రావడం శుభపరిణామం. గూగుల్ ఆవిష్కరణలు.. ఏపీ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ రెండూ కలుస్తున్నాయి. ఓడరేవుల వంటి రంగాల్లో పని చేస్తున్న ప్రతిష్ఠాత్మక సంస్థ అదానీ.. ప్రజలకు కమ్యూనికేషన్‌తో అనుసంధానం చేస్తున్న మరో సంస్థ ఎయిర్‌టెల్.. ఈ మూడు సంస్థలు ఎప్పుడూ నూతన ఆలోచనలు చేస్తుంటాయన్నారు. 2028 సెప్టెంబర్ నాటికి గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణం పూర్తి కావాలి. రెండు, మూడు నెలలు ముందుగానే పూర్తి చేసేందుకు సహకరిస్తాం. జులైలో భోగాపురం ఎయిర్‌పోర్టును జాతికి అంకితం చేస్తాం. భవిష్యత్‌లో అనకాపల్లి జిల్లా మరో రంగారెడ్డి జిల్లాగా మారుతుంది. వ్యాపార నిర్వహణ ఖర్చు.. మిగిలిన నగరాలకంటే చాలా తక్కువగా ఉంటుంది. జూన్ 1న దక్షిణ కోస్తా రైల్వేజోన్ ప్రారంభమవుతుందని అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. ఎంవోయూలకే పరిమితం కాదు.. ముందుకు ఎలా తీసుకెళ్లాలో చూపిస్తున్నాం. పెట్టుబడులు, ఒప్పందాలే కాదు.. ప్రారంభంలోనూ ముందున్నాం అని చంద్రబాబు అన్నారు. అలాగే విశాఖకు గూగుల్ రాక ఉత్తరాంధ్రకే గర్వకారణమని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటవుతోందని తెలిపారు. విశాఖను గూగుల్ ఎంపిక చేసుకోవడం ఏపీకి గర్వకారణమని వ్యాఖ్యానించారు. గూగుల్, ఎయిర్‌టెల్ రెండూ కీలక సంస్థలని వెల్లడించారు. సెప్టెంబర్ 2028 నాటికి గూగుల్ డేటా సెంటర్ పూర్తవుతుందని స్పష్టం చేశారు. అతి త్వరలో అన్నిరంగాల్లో ఏఐ సేవలు వస్తాయని వివరించారు. 60 రోజుల్లో అనకాపల్లి, విశాఖపట్నానికి గోదావరి నీళ్లు వస్తాయని చెప్పుకొచ్చారు. గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విశాఖకు అద్భుతమైన కనెక్టివిటీ ఉందని తెలిపారు. 2028 చివరినాటికి ఆర్సెలార్ మిట్టల్ ప్లాంట్ తొలిదశ పూర్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏఐ సిటీగా విశాఖ ఉంటుందని.. తెలిపారు. టెక్నాలజీలో దేశానికే గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్ ఉందని వెల్లడించారు. పెట్టుబడిదారులే ఏపీకి భాగస్వాములని చెప్పారు. ఒప్పందాలే కాదని.. గ్రౌండింగ్ కూడా తమదే బాధ్యత అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఏఐ యుగంలో గూగుల్ డేటా సెంటర్ కీలకం

### గ్లోబల్ ఏఐ ఎకానమీ దిశగా ఆంధ్రప్రదేశ్ పరుగులు

### గూగుల్ క్లౌడ్, గ్లోబల్ ఇన్‌ఫ్రా వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే

: ఆనందపురం మండలం తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు శంకుస్థాపన జరిగింది. మంగళవారం ఉదయం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భూమి పూజ చేశారు. వన్ గిగా వాట్ సామర్థ్యంతో రూ.1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో మెగా డేటా సెంటర్‌ను గూగుల్ సంస్థ ఏర్పాటు చేయనుంది. డేటా సెంటర్‌కు తర్లువాడ, అడవివరం, రాంబిల్లిలో మొత్తం 600 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. అన్ని రకాల అనుమతులను సర్కార్ క్లియర్ చేసింది. ఈ సందర్భంగా గూగుల్ క్లౌడ్, గ్లోబల్ ఇన్‌ఫ్రా వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే మాట్లాడుతూ... గూగుల్ ఇండియా ఏఐ హబ్‌కు ఇవాళ చేసిన శంకుస్థాపన 2047 వికసిత్ భారత్‌కు ఓ పునాదిరాయి లాంటిదన్నారు. ఏఐ యుగంలో విశాఖలో ఏర్పాటు చేస్తున్న ఈ డేటా సెంటర్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. భారత డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లోనూ ఈ డేటా సెంటర్ అత్యంత ముఖ్యమైనదని చెప్పుకొచ్చారు. గ్లోబల్ ఏఐ ఎకానమీ దిశగా ఇప్పుడు విశాఖ, ఆంధ్రప్రదేశ్ పరుగులు
పెడుతోందని అన్నారు. ఇంటర్నేషనల్ సబ్ సీ గేట్ వేగా ఉన్న ముంబై, చెన్నైలతో పాటు విశాఖ కూడా కీలకంగా మారిందని వెల్లడించారు. కొత్త ఫైబర్ ఆప్టిక్ లైన్లు ఇతర ప్రాంతాలతో విశాఖను అనుసంధానం చేస్తాయని బికాస్ కోలే తెలిపారు. సముద్ర గర్భ లైన్లతో సంప్రదాయ నౌకాయాన మార్గాలు ఇక డిజిటల్ ట్రేడ్ రూట్లుగా మారతాయన్నారు. అదానీ కనెక్స్, ఎయిర్ టెల్ నెక్స్‌ట్రాలు ఈ డేటా సెంటర్ ఏర్పాటులో భాగస్వామ్యం వహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇండస్ట్రియల్ కారిడార్‌గా ఎదుగుతున్న ఈ ప్రాంతానికి టెక్ ఫ్యూచర్‌ను అందించేలా ఈ డేటా సెంటర్ ఉంటుందని చెప్పారు. స్థానిక యువతకు ఉద్యోగ భద్రత, ఇంధన భద్రత, నీటి వినియోగం లాంటి అంశాలతో స్థానిక భాగస్వామ్యంతో ముందుకు అడుగులు వేస్తామన్నారు. యువతకు భవితను అందించేలా వారికి అడ్వాన్స్‌డ్ క్లౌడ్, ఏఐలో శిక్షణ కార్యక్రమాలను గూగుల్ నిర్వహిస్తుందని తెలిపారు. 10 వేల మందికిపైగా మహిళలకు మైక్రో ఎంటర్‌ప్రైజ్‌గా మారేందుకు సహకారం అందిస్తుందని అన్నారు. న్యూ ట్రాన్స్ మిషన్ లైన్లు, ఎనర్జీ స్టోరేజి సిస్టమ్స్ లాంటివి ఈ ప్రాంతానికి ఇంధన భద్రతను కల్పిస్తాయన్నారు. విశాఖలోని వివిధ నివాస ప్రాంతాలు, పర్యావరణ పరిరక్షణతో పాటు ఈ ప్రాంతానికి ఆర్థిక స్థిరత్వం కల్పించేలా ఈ డేటా సెంటర్ నిర్మితం అవుతుందని బికాస్ కోలే వెల్లడించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస్ వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు లోకేశ్, అనిత, బాల వీరాంజనేయ స్వామి, సంధ్యారాణి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ఎంపీలు, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సరికొత్త చరిత్రకు నాంది పలికాం

చేశారు. ఈ కార్యక్రమంలో గూగుల్ క్లౌడ్ సంస్థ ప్రతినిధులు, కేంద్రమంత్రులు అశ్విని వైష్ణవ్, కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మ, హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ డేటా సెంటర్‌కు తర్లువాడ, రాంబిల్లి, అడవివరంలో 600 ఎకరాలను ఏపీ సర్కార్ కేటాయించింది. ఈ కార్యక్రమంలో పాల్గొని మంత్రి లోకేశ్ మాట్లాడారు. విశాఖ అంటే గూగుల్ అని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు ఒకలెక్క.. ఇక నుంచి మరో లెక్క అని చెప్పుకొచ్చారు. ఇవాళ్టి నుంచి విశాఖ ముఖచిత్రం మారబోతోందని తెలిపారు. సరికొత్త చరిత్రకు ఇవాళ పునాదిగా మారిందని వెల్లడించారు. ఇకపై డేటా ఏఐ హబ్‌గా విశాఖపట్నం మారుతోందని వివరించారు. పెట్టుబడులతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోందని ఉద్ఘాటించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోని ఐదేళ్లు ఏపీలో విధ్వంస పాలన చూశామని విమర్శించారు. గూగుల్ ప్రాజెక్టు తెచ్చిందెవరని గూగుల్‌ని అడిగితే చంద్రబాబు పేరే చెబుతోందని అన్నారు. వైసీపీ పాలనలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు భయపడ్డారని ఆరోపించారు. తమది గూగుల్.. వైసీపీది గొడ్డలి.. బోత్ ఆర్ నాట్ సేమ్ అని చెప్పుకొచ్చారు. నమో అంటే నాయుడు.. మోదీ అని మంత్రి లోకేశ్ అభివర్ణించారు.

# 70 నిముషాల్లోనే ప్రయాణం

**మొదటిపేజీ తరువాయి**

చెన్నై నుంచి కోల్‌కతా మధ్య రైల్వే లైన్లను 4 లేన్లుగా విస్తరించే పనులు చేపడతామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

గతంలో చంద్రబాబు సైబరాబాద్ నిర్మించారని.. ఐటీ అభివృద్ధిలో సైబర్ టవర్‌ది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. చంద్రబాబు విజన్‌కు సెల్యూట్ చేస్తున్నామని అన్నారు. ఆయనను దేశం గర్వించే విజనరీ లీడర్‌గా కేంద్రమంత్రి అభివర్ణించారు. యువనేత లోకేశ్ ఎనర్జీ, నాయకత్వం అద్భుతమని కొనియాడారు. సమస్యల పరిష్కారంలో యువనేతలకు లోకేశ్ ఆదర్శమని పేర్కొన్నారు. తయారీ రంగంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయని, భవిష్యత్తులో ఎలక్ట్రానిక్స్ తయారీ అత్యంత కీలకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీలో భారత్ కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. 2024 నుంచి సెమీకండక్టర్ల తయారీపై కేంద్రం దృష్టి సారించిందని తెలిపారు. గూగుల్ వంటి ప్రముఖ సంస్థలు విశాఖపట్నానికి రావడం శుభపరిణామమని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జూన్ 1 నుంచి విశాఖపట్నం రైల్వే జోన్‌ను నోట్ఫి÷ చేస్తామని కేంద్ర మంత్రి ప్రకటించారు.

# నేడు పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు

**మొదటిపేజీ తరువాయి**

ఈ మేరకు ఎన్నికల సంఘం(ఈసీ) విస్తృతమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టింది. ఏడు జిల్లాల్లో కలిపి 2,321 కంపెనీల కేంద్ర బలగాలను మోహరించి ంది. కోల్‌కతాలో బలగాల మోహరింపు అధికంగా ఉంది. ఇక్కడ 273 కంపెనీల బలగాలు మోహరించాయి. మొత్తం 142 మంది సాధారణ పరిశీలకులు, 95 మంది పోలీసు పరిశీలకులు, 100 మంది వ్యయ పరిశీలకులను నియమించారు.

ఓటర్ల పరంగా చూస్తే..

రెండో విడతలో భాగంగా మొత్తం 3.21 కోట్ల మంది ఓటర్లలో.. 1.64 కోట్ల మంది పురుషులు, 1.57 కోట్ల మంది స్త్రీలు, 792 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. భౌగోళిక విస్తీర్ణం పరంగా ఎన్నికలకు వెళ్తున్న నియోజకవర్గాల్లో అత్యంత చిన్నది కోల్‌కతాలోని జోరాసంకో కాగా, అత్యంత పెద్దది నదియాలోని కళ్యాణి. ఓటర్ల సంఖ్య పరంగా అత్యంత చిన్న నియోజకవర్గం భాట్‌పారా (1,17,195 మంది ఓటర్లు) కాగా, అత్యంత పెద్దది చంచురా (2,75,715 మంది ఓటర్లు). రెండవ దశలో ఎన్నికలకు వెళ్తున్న 142 స్థానాలు ఏడు జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. ఇందులో ఉత్తర 24 పరగణాలు (33 స్థానాలు), దక్షిణ 24 పరగణాలు (31), నదియా (17), హౌరా (16) కోల్‌కతా (11), హుగ్లీ (18), పుర్బా బర్ధమాన్ (16)లు ఉన్నాయి.

# జూన్ 1 నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్

దక్షిణ కోస్తా రైల్వే జోన్ (ఎస్ సీఓఆర్) కార్యకలాపాలను ఈ ఏడాది జూన్ 1వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు విశాఖపట్నంలోని వీఎంఆర్డీఏ కార్యాలయంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రైల్వే జోన్ కార్యాలయాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలిసి ఆయన సందర్శించారు.

అనంతరం ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రితో కలిసి దక్షిణ మధ్య, తూర్పు, దక్షిణ కోస్తా రైల్వే జోన్ల ఉన్నతాధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు కొత్త జోన్ కార్యకలాపాలు, ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ప్రజెంటేషన్ ఇచ్చారు.

ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. కొత్తగా ఏర్పాటవుతున్న జోన్‌లో కొన్ని పాలనాపరమైన మార్పులు చేయాలని, మరికొన్ని సెక్షన్లను విలీనం చేయాలని కోరారు. ముఖ్యంగా ఏపీ రాష్ట్ర పరిధిలోని అరకు – కొత్తవలస, కర్నూలు – డోన్ సెక్షన్లను కొత్త జోన్‌లో కలపడం ద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందని వివరించారు. రాష్ట్రంలో రైల్ రూట్ డెన్సిటీ తక్కువగా ఉండటం వల్ల ఏపీని లాజిస్టిక్స్ హబ్‌గా మార్చాలన్న లక్ష్యానికి ఇబ్బంది కలుగుతోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పోర్టుల పరిధిలో ఉన్న ఇతర రాష్ట్రాల హింటర్ ల్యాండ్‌ను రైల్వే మార్గాల ద్వారా కనెక్ట్ చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు.

# ఇంధన భయం..

**మొదటిపేజీ తరువాయి**

కడుతున్నారు. నిన్న, నేడు నగరవ్యాప్తంగా పెట్రోల్ బంకుల వద్ద కిలోమీటర్ల కొద్దీ క్యూ కనిపించింది. నిల్వలు తగ్గిపోవడం లేదా విపరీతమైన డిమాండ్ కారణంగా పలు పెట్రోల్ బంకులను తాత్కాలికంగా మూసివేశారు. పలు పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. ప్రధానంగా డీజిల్ దొరకడం లేదు. దీనితో ఇంధనం దొరికే బంకుల్లో రద్దీ పెరుగుతోంది. వాహనదారులు సైబరాబాద్ పోలీస్ పెట్రోల్ బంకు వద్దకు బారులు తీరారు. ఈ బంకు వద్ద దాదాపు రెండు కిలోమీటర్ల మేర కార్లు వరుస కట్టాయి.

# ఇరాన్ శాంతి ప్రతిపాదనలకు రష్యా మధ్యవర్తిత్వం

**మొదటిపేజీ తరువాయి**

మధ్యవర్తిత్వం వహించేందుకు రష్యా సానుకూలత వ్యక్తం చేసిందని సమాచారం.

చర్చలను తిరిగి ప్రారంభించాలన్న అమెరికా అభ్యర్థనను ఇరాన్ పరిశీలిస్తోందని అరాగ్చీ తెలిపారు. తొలి విడత చర్చలు విఫలం కావడానికి అమెరికాయే కారణమని ఆయన ఆరోపించారు. ఇరాన్‌కు చెందిన రెండు చమురు నౌకలు మెజెస్టిక్ ఎక్స్, తిఫానీలను అమెరికా స్వాధీనం చేసుకోవడంపై టెహ్రాన్ విదేశాంగ శాఖ మండిపడింది. ఈ చర్య సముద్ర దోపిడీని చట్టబద్ధం చేస్తోందని ధ్వజమెత్తింది. ఇదిలావుండగా యుద్ధానికి ముగింపు పలికేందుకు, హార్ముజ్ జలసంధిని తెరిచేందుకు ఇరాన్ అందజేసిన తాజా శాంతి ప్రతిపాదనలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జాతీయ భద్రతా బృందం సమీక్షిస్తోంది. చర్చలలో తమ అణు కార్యక్రమాన్ని ప్రస్తావించవద్దని, దానిపై తర్వాత చర్చిద్దామని ఇరాన్ సూచించింది. అయితే ఇరాన్ ప్రతిపాదనలపై ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారని, వాటిని ఆయన ఆమోదించబోరని అమెరికా మీడియాలో వార్తలు వచ్చాయి. హార్ముజ్ జలసంధిని తక్షణమే, ఎలాంటి ఆటంకాలు లేకుండా తెరవాలంటూ పలు దేశాలు కోరుతున్నాయి. బావీఎరైన్ నేతృత్వంలో ఆయా దేశాలు ఈ మేరకు ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

**దిగ్బంధాన్ని తప్పించుకొని హార్ముజ్‌ను దాటుతున్న నౌకలు**

హార్ముజ్ జలసంధిని అమెరికా నౌకాదళం దిగ్బంధించినప్పటికీ అనేక చమురు నౌకలు దానిని దాటుకొని ప్రయాణం సాగిస్తున్నాయి. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌కు తూర్పు వైపున మోహరించిన అమెరికా దళాలు నౌకల రాకపోకలను నియంత్రిస్తూ, ఆంక్షలను అమలు చేస్తున్నాయి. అయితే ఇరాన్‌కు చెందిన ఖర్గ్ దీవి నుంచి నేరుగా ముంబయికి చేరుకునే మార్గం ఒకటుందని పరిశీలకులు తెలిపారు.

ఇటీవలే దేశ్ గరిమ అనే భారత నౌక జలసంధిని దాటింది. జగ్ అర్నవ్, సన్మర్ హెరాల్డ్ నౌకలపై ఇరాన్ సేనలు కాల్పులు జరిపిన రోజే దేశ్ గరిమ నౌక హార్ముజ్‌ను దాటేసింది. అది గత బుధవారం ముంబయికి చేరుకుంది. ఖతార్‌లోని రాస్ లాఫన్ నుంచి బయలుదేరిన ఈ నౌకలో 97 వేల మెట్రిక్ టన్నుల ముడి చమురు ఉంది. ఒక్క దేశ్ గరిమ మాత్రమే కాదుఈ నెల 13న అమెరికా దిగ్బంధం అమలులోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటి వరకూ 30కి పైగా నౌకలు హార్ముజ్‌ను దాటాయి. వివిధ దేశాలకు చెందిన నౌకలు ఇరాన్ నుంచి ముంబయి వైపు వస్తున్నాయని వార్తలు అందుతున్నాయి. అయితే ఈ సమాచారాన్ని భారత్, టెహ్రాన్ అధికారులు ఇంకా ధృవీకరించలేదు. ఇప్పటి వరకూ 34 నౌకలు అమెరికా దిగ్బంధాన్ని దాటుకొని బయటికి వచ్చాయని ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక తెలిపింది. హార్ముజ్ నుంచి బయటికి వచ్చిన నౌకలు పర్షియన్ గల్ఫ్‌లో ప్రవేశిస్తున్నాయని చెప్పింది. కాగా ప్రస్తుతం హార్ముజ్‌లో ఇంకా 14 భారత నౌకలు ఉన్నాయని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.

# భావితరాల కోసమే ఫ్యూచర్ సిటీ

**మొదటిపేజీ తరువాయి**

మంగళవారం మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌రాబు, జూపల్లి కృష్ణారావుతో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. మల్కాజిగిరి ఆక్టోపస్ భవనం, డీసీపీ భవనం, గచ్చిబౌలిలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ భవనాలకూ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీఎం మాట్లాడారు. తమ ప్రభుత్వం మానవతా దృక్పథంతో ప్రజా పాలనకు కృషి చేస్తోందన్నారు. గ్రామాలను ఫ్యూచర్ సిటీలో చేర్చాలని వినతులు వస్తున్నాయని తెలిపారు. ఫ్యూచర్ సిటీ పరిధిలో ఉన్న ఆయా గ్రామాల సర్పంచులు గ్రామసభలు నిర్వహించి, గ్రామసభ పత్రాలను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి అందజేయాలని సూచించారు. అనంతరం ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ప్రపంచంలోనే ఉన్నతంగా ఉండాలనే లక్ష్యంతో ఫ్యూచర్ సిటీలో పోలీస్ కమిషరేట్ భవనం నిర్మిస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.

**అభివృద్ధి పనుల్లో పరుగు**

60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులు పూర్తవుతున్నాయనీ, రెండు నెలల్లో స్కిల్ భవనాన్ని ప్రారంభోత్సవం చేస్తామన్నారు. దేశంలోనే ఎక్కడా లేని 360 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టామన్నారు. రైతులకు నష్టం కాకుండా గిట్టుబాటు ధర వచ్చేటట్టు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అన్ని శాఖల అధికారులు సామాన్య ప్రజల పట్ల మానవీయ కోణంలో ఆలోచించి, తమ దగ్గరకు వచ్చిన వారి సమస్యల్ని పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

**శంషాబాద్‌లో బుల్లెట్ రైల్వేస్టేషన్**

దేశంలో ఏడు బుల్లెట్ ట్రైన్స్ మంజూరు చేస్తే మూడు మన రాష్ట్రానికే వచ్చాయనీ, బెంగళూరు– హైదరాబాద్, శంషాబాద్–పూణే, శంషాబాద్– అమరావతి–చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్‌కు మార్గం సుగమమైందని వివరించారు. దీనితో రంగారెడ్డి జిల్లాలో అద్భుతం జరగబోతోందన్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు దగ్గర మెట్రో రైలు, బుల్లెట్ రైలు నిర్మాణం కోసం స్టేషన్లు నిర్మిస్తామని చెప్పారు. రాష్ట్రం శాంతి భద్రతలు బాగున్నాయంటే దానికి పోలీసులే కారణమన్నారు. మిగిలిన మావోయిస్టులు జన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు 820 మంది మావోయిస్టులు లొంగి పోయారని తెలిపారు. గణపతి అనారోగ్యంగా ఉన్నారని తమకు తెలిసిందనీ, వారు లొంగిపోతే ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.

జూన్ 2న ఎఫ్‌టీడీసీ కార్యాలయం ప్రారంభం

ప్రస్తుత ఫ్యూచర్‌సిటీ ప్రాంతంలో కాలుష్యా న్ని ప్రేరేపించే ఫార్మాస్యూటికల్ కంపెనీలను ఏర్పాటు చేయడానికి గత పాలకులు ప్రయత్నాలు చేశారనీ, వాటిని కాదని తాము భవిష్యత్ నగరాన్ని నిర్మిస్తున్నామన్నారు. జూన్ 2లోగా ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ప్రారం భిస్తామన్నారు. అనంతరం ఇక్కడి నుంచే సమీక్షలు నిర్వహించి పెట్టుబడులను ఆహ్వానిస్తామని తెలి పారు. ఫ్యూచర్‌సిటీ అభివృద్ధిలో భాగంగా నష్టపో తు న్న రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.

ఆదివాసీల అభివృద్ధికి పోలీస్ నిధులు : డీజీపీ శివధర్‌రెడ్డి

కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ లొంగిపోయిన మావోయిస్టు లకు పునరావాసం కల్పించే విషయంలో టూరి జం, అటవీశాఖలతో కలిసి కొత్త వ్యూహాలు రచించి ముందుకు సాగుతున్నామని తెలిపారు. ముఖ్యం గా, తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలను ఆనుకొని ఉన్న ఆరు జిల్లాలను ఇంకా సెక్యూరిటీ జోన్‌గానే ప్రభుత్వం చూడటానికి అనుమతించ డంతో ఆ నిధులను కూడా ఆదివాసీల అభివృద్ధి కోసం ఉపయోగిస్తున్నామని చెప్పారు.

## తెలంగాణ పోలీస్ సారథి

# సీవీ ఆనంద్

**మొదటిపేజీ తరువాయి**

పనిచేస్తున్న ఆనంద్‌ను బదిలీ చేసి, ఎంపిక ప్రక్రియ అనంతరం డీజీపీగా నియమించినట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. యూపీఎస్సీ మార్గదర్శకాల ప్రకారం ఎంపానెల్ కమిటీ సిఫారసుల ఆధారంగా ఈ నియామకం జరిగినట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామక్రిష్ణరావు వెల్లడించారు. కాగా ప్రస్తుత డీజీపీ బత్తుల శివధర్‌రెడ్డి ఈనెల 30న పదవీ విరమణ చేస్తున్నారు. అదే రోజు లేదా మరుసటి రోజు (మే1న) రాష్ట్ర పోలీసు పగ్గాలను ఆనంద్ చేపట్టనున్నారని తెలిసింది. అదే సమయంలో మరికొందరు సీనియ ఐపీఎస్‌ల బదిలీలు కూడా జరిగే అవకాశం ఉందని సమాచారం. 1968 జూన్ 5న హైదరాబాద్ పాతబస్తీలోని పేట్లబుర్జ్ ప్రభుత్వ ఆస్పత్రిలో జన్మించిన ఆనంద్, విద్యారంగంలోనే కాక క్రీడల్లోనూ ప్రతిభ కనబర్చారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, నిజాం కాలేజ్‌లో చదివిన ఆయన, ఉస్మానియా యూనివర్సిటీలో ఎకనామిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. యువకుడిగా హైదరాబాద్ అండర్–19 క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. 1991 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ఆయన, కెరీర్ ప్రారంభంలోనే మావోయిస్టు ప్రభావిత జిల్లాల్లో ధైర్యవంతమైన ఆపరేషన్లతో గుర్తింపు పొందారు. నిజామాబాద్ ఎస్పీగా పనిచేసిన సమయంలో నక్సలిజాన్ని అదుపులోకి తీసుకువచ్చినందుకు ప్రెసిడెంట్ గ్యాలెంట్రీ మెడల్ అందుకున్నారు. హైదరాబాద్ నగరంలో డీసీపీగా పనిచేసిన సమయంలో గణేశ్ నిమజ్జన నిర్వహణలో వినూత్న మార్పులు తీసుకువచ్చారు. ట్రాఫిక్ అదనపు కమిషనర్‌గా ఈ–చలాన్, డ్రంక్ డ్రైవింగ్ నియంత్రణ, ఆటోమేటిక్ సిగలింగ్ వంటి పద్ధతులను ప్రవేశపెట్టి ట్రాఫిక్ నిర్వహణలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. సైబరాబాద్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో మహిళల భద్రత కోసం 'షీ టీమ్స్', సీసీటీవీల విస్తరణ వంటి కీలక చర్యలు చేపట్టారు. యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) డీజీగా, సివిల్ సప్లైస్ కమిషనర్‌గా ఉన్నప్పుడు రేషన్ వ్యవస్థలో ఈ–పాస్ యంత్రాలు, జీపీఎస్ ట్రాకింగ్ అమలు చేసి పారదర్శకతను పెంచారు. కేంద్ర డిప్యూటేషన్‌లో సీఐఎస్‌ఎఫ్‌లో ఐజీగా పనిచేసి దేశవ్యాప్తంగా విమానాశ్రయ భద్రతను పర్యవేక్షించారు. అనంతరం హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టి నగరంలో శాంతి భద్రతలను సమర్థంగా నిర్వహించారు. నార్కోటిక్స్, సైబర్ క్రైమ్ నియంత్రణలో కీలక పాత్ర పోషించారు. 2025లో దుబాయ్‌లో జరిగిన వరల్డ్ పోలీస్ సమ్మిట్‌లో నార్కోటిక్స్ నియంత్రణలో ఉత్తమ ప్రతిభకు అంతర్జాతీయ అవార్డు అందుకున్నారు. ఇటీవల హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీగా పనిచేసిన ఆయన, ఇప్పుడు రాష్ట్ర అత్యున్నత పోలీస్ హోదా డీజీపీగా బాధ్యతలు చేపట్టనున్నారు. మొత్తంగా 35 ఏండ్ల సుదీర్ఘ సేవలో సాంకేతికత, పారదర్శకత, కఠిన పరిపాలనతో ముందుకు సాగే అధికారిగా సి.వి. ఆనంద్ పేరు పొందారు

# చెరువు మట్టి అక్రమ తవ్వకాల జోరు

## రైతుల పేరుతో మట్టి మాఫియా దందా.









**ఓబులవారిపల్లి ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.**

భారీ యంత్రాలతో చెరువుల్లోని సారవంతమైన మట్టిని మట్టి మాఫియా అక్రమ తవ్వకం జరిపి రవాణా చేస్తుంటే అధికార యంత్రాంగం తెలిసిన తెలియనట్లు మౌనముని మన్మోహన్ సింగ్ లా మౌనంగా ఉండడం అర్థం పరమార్థం పై అధికారులకే తెలియాలి?

ఓబులవారిపల్లి మండలంలో అక్రమ తవ్వకాల జోరు రైతుల పేరుతో మట్టి మాఫియా దందాహోరు సాగుతోందని,ఓబులవారిపల్లి మండలంలో చెరువుల్లో అక్రమ మట్టి తవ్వకాలు ఆగని దందాగా మారాయి,రైతులు తమ పొలాలను సారవంతంగా చేసుకునేందుకు రైతులు ఆ పొలాలలో మంచి పంట దిగుబడి సాధించేందుకు ప్రభుత్వం సదుద్దేశంతో చెరువుల నుంచి మట్టిని తవ్వుకునే వెసులుబాటు రైతులకు కల్పించింది, దీనిని అదునుగా తీసుకొని కొందరు అక్రమార్కులు ఈ సదుపాయాన్ని దుర్వినియోగం చేస్తూ చెరువుల్లోని సారవంతమైన మట్టిని అక్రమ తవ్వకాలు జరిపి రైతు పొలాలకు కాకుండా ఇటుకుల బట్టి లకు ప్రభుత్వ అనుమతి లేకుండా తరలించి లక్షల రూపాయల వ్యాపారంగా మార్చుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల పరిధిలోని జిల్లేళ్ల మడక చెరువులో రాత్రి, పగలు తేడా లేకుండా భారీ యంత్రాలతో మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయి. రైతుల పేర్లపై అనుమతులు తీసుకుని, ఆమట్టిని పొలాలకు తరలించాల్సింది పోయి ఒకేచోట డంపింగ్ చేసి, అక్కడి నుంచి ప్రాంతాన్ని బట్టి రేటు నిర్ణయించి లక్షల రూపాయలకు విక్రయిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లెల్ల మడక చెరువులో అక్రమ తవ్వకం చేసి చెరువు మట్టిని తరలిస్తుంటే అధికారులకు సమాచారం అందిన తెలియనట్లు నటిస్తున్నారని కొందరు స్థానికులు ఆరోపిస్తున్నారు, గమనించవలసిన విషయం ఏమిటంటే, ఓబులవారిపల్లి మండలంలో సుమారు 40కి పైగా ఇటుక బట్టీలు నడుస్తున్నాయని ఎటువంటి అనుమతులు లేకుండా ఈ ఇటుక బట్టీలు నడుస్తున్నాయని, వీటికి సరిపడా అనువైన మట్టి ఎక్కడి నుంచి తరలిస్తున్నారో అధికారులకు తెలియని సమాచారం కాదుగా???సమాచారం తెలిసిన అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని అధికారులపై ఆరోపణల వెల్లువెత్తుతున్నాయి, గనుల్లో ఉపయోగించే భారీ యంత్రాలతో చెరువు మట్టిని తవ్వి, తక్కువ ధరలకు ఇటుక బట్టీల నిర్వాహకులకు సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు,ఈ అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం మాత్రం మౌనంగా ఉండటంపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారినా, అధికారులు మారిన,ఈ అక్రమాలు ఆగకపోవడం అనుమానాలకు తావిస్తోంది, ఈ అక్రమాలపై సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచవలసిన అధికారులు అలా ఉంచకుండా అక్రమ మార్గంలో బయటపెట్టడం వల్ల ఫిర్యాదుదారులు భయాందోళనలకు గురవుతున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చెరువులు ప్రజా వనరులుగా ఉండగా, ఈ విధంగా మట్టి కొల్లగొట్టడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జెడ్ హెచ్ డి సి భూముల అవకతవకలపై విచారణ చేయండి

## నిజమైన లబ్ధిదారులకు భూములు ఇప్పించండి.

**ఓబులవారిపల్లి ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.**



ఓబులవారిపల్లి మండల పరిధిలోని చిన్నఓరంపాడు రెవెన్యూ గ్రామంలోని జెడ్హెచ్డీసీ భూముల కేటాయింపు, వినియోగంపై వివాదం నెలకొన్నది. 1971 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం కొంత భూమిని జెడ్ హెచ్ డి సి కార్పొరేషన్ పరిధిలోనికి తీసుకువచ్చి ఆ భూమిని కార్పొరేషన్ ద్వారా నిరుపేద లబ్ధిదారులకు ప్రభుత్వం కేటాయించిన ఈ భూములకు సాగు చేసుకునేందుకు ప్రభుత్వం సరైన సదుపాయాలు అనగా విద్యుత్తు నీటి సౌకర్యం ఇతరత్ర మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం ఖాళీగా ఉన్న భూములలో వారి పేరు మీద ఆ భూములు లేకపోయినా వారు ఆక్రమించుకోవడం వల్ల ప్రస్తుతం కొందరి ఆధీనంలో ఉన్నట్లు స్థానిక వర్గాలు, మరియు నిజమైన లబ్ధిదారులు మా భూములు మాకు కావాలని అధికారులు నిజమైన లబ్ధిదారులకు తిరిగి ఇప్పించవలసినదిగా కోరుతూన్నారు, కొందరు దళారులు అధికారులకు ఆశ చూపి ఆ భూములను నిజమైన లబ్ధిదారుల పేరున ఉన్న వాటిని డబ్బులు తీసుకుని ఇతరుల పేర్లపై మార్చి ఇవ్వడం జరిగినదని ఇలాంటి అక్రమాల నిగ్గు తేల్చి నిజమైన లబ్ధిదారులకు ఆ భూములు చెందేలా అధికారుల చర్యలు తీసుకోవాలని దగాపడ్డా పేదవారు కోరుతున్నారు,

2752 సర్వే నంబర్కు సంబంధించిన భూముల విషయంలో మడగలం గోవిందమ్మ, రాచూరు చిన్న పెంచలయ్య ఇలా ఎంతోమంది పేద లబ్ధిదారులు తమ భూములు ఇతరులు చేసుకుంటున్నారని అధికారులు మాకు సరైన సౌకర్యాలు కల్పించకపోవడం వల్లే మేము మా భూములు సాగు చేసుకోలేకపోయామని ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరచి మాపై దయవుంచి మా భూములు మాకు ఇప్పించి సౌకర్యాలు కల్పిస్తే సాగు చేసుకుని సమాజంలో ఎదుగుతామని కోరుతున్నారు, ఉదాహరణకు పై పేర్లు ప్రస్తావనకు వస్తున్నాయి. సంబంధిత భూములపై హక్కుల అంశం వివాదాస్పదంగా ఉండగా, కొంతమంది వ్యక్తులు బినామీ రూపంలో భూములను ఆక్రమించుకున్నారనే ఆరోపణలు భారీగా వినిపిస్తున్నాయి.

సర్వే నంబర్లకు సంబంధించిన వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో, సంబంధిత విభాగాల మధ్య సమన్వయం అవసరమని భావిస్తున్నారు. ట్రాన్స్కో శాఖ ద్వారా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరులో పారదర్శకతపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయని . కొన్ని ప్రాంతాల్లో వేగవంతంగా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయబడుతున్నట్లు సమాచారం అందుతున్నప్పటికీ, ఇతర అభ్యర్థనలు పెండింగ్లో ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ విషయంపై మండల తహసీల్దార్ యామిని ఆగస్టు 15 సెలవు దినాన జండా వందనం అనంతరం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, సంబంధిత పక్షాల భూ రికార్డులను సమర్పించవలసిందిగా ఆదేశించారు.

అయితే, క్షేత్రస్థాయిలో పరిస్థితులపై సమగ్ర నివేదిక సమర్పణ, తదనంతర చర్యలపై స్పష్టత అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యకలాపాలు, భూ వినియోగం సంబంధిత నియమ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా అనే విషయంపై సంబంధిత అధికారులు పరిశీలన జరపాల్సిన అవసరం ఉంది.

అర్హులైన నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా, వివాదాస్పద అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పిసిపిఎన్డిటిలో మహిళా పోలీసులు భాగస్వామ్యం కావాలి






## జిల్లా ఇన్చార్జ్ వైద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి

**అనంతపురం ఏప్రిల్ 28,(రిపబ్లిక్ న్యూస్):**

లింగ నిర్ధారణ నిషేధి చట్టం అమలులో స్వర్ణ వార్డుల్లో పనిచేస్తున్న మహిళా సంక్షేమ సిబ్బంది, మహిళా పోలీసులు భాగస్వాములు కావాలని జిల్లా ఇంచార్జ్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీయుత జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మంగళవారం స్థానిక డీఎంహెచ్వో కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై మహిళా పోలీస్ లకు శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు తగ్గిపోతున్న లింగ నిష్పత్తి ఆందోళన కలిగిస్తుందన్నారు. ఆడ కూతురు ప్రాముఖ్యత, లింగ వివక్ష నివారణ పై సమాజానికి తెలియ చెప్పాల్సిన బాధ్యత మహిళా పోలీసులు కూడా తీసుకోవాలన్నారు. అనంతపురం నగరానికి చెందిన స్వర్ణ సచివాలయంలో పనిచేస్తున్న మహిళా పోలీసులు పాల్గొన్నారు.

**లింగ నిర్ధారణ నిషేధ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి**

పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ మహిళా జాతిని రక్షించుకునేందుకు లింగ నిర్ధారణ నిషేధ చట్టం పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రజల మధ్యన పనిచేస్తున్న మహిళా పోలీసులు చట్ట అమలుకు సరైన వారధులని చెప్పారు. జిల్లా మాస్ మీడియా అధికారి ఈ .నాగరాజు శిక్షణ ఇస్తూ చట్టాన్ని విపులంగా వివరించి అమలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మాస్ మీడియా అధికారి లక్ష్మీనారాయణ, దిశా పోలీస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, న్యాయ సలహాదారులు ఆషారాణి, సంధ్యారాణి, ఆరోగ్య విద్యాధికారులు వేణుగోపాల్, వెంకటేశ్వరరావు, కిరణ్ మరియు డెమో సిబ్బంది పాల్గొన్నారు.



# కన్నుల పండుగల రథోత్సవం

**చౌడేపల్లి ప్రతినిధి ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్**



స్థానిక మృత్యుంజయశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రథోత్సవాన్ని కన్నుల పండుగల నిర్వహించారు ఉదయాన్నే ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో శివపార్వతులు శ్రీ వినాయక స్వాములకు విశేషాలు అలంకరణ నిర్వహించారు. అనంతరం ఆలయం నుంచి గ్రామ పెద్దలందరూ రథోత్సవ ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారు బలిజ కులస్తులచే ఈ రథోత్సవం జరిగింది పలువురు దాతలు మధ్యాహ్నం సమయంలో శీతల పానీయాలు భక్తులకు అందించారు మడుగు పేరు అనంతరం సాయంత్రం గ్రామ పెద్దలు బలిజ కులస్తులు వినాయక యూత్ ఆధ్వర్యంలో రథోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగ నిర్వహించారు స్వామి అమ్మవార్లను రథంపై ఉంచి ప్రతి ఇంటి నుంచి పూజలు అందుకునేలా కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా రథం ముందు వివిధ రకాల కోలాటలు జక్కీకలు సాంస్కృతిక కార్యక్రమాల నడుమ రథోత్సవం ఘనంగా జరిగింది వివిధ పుష్పాలతో రతాన్ని అలంకరించారు స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను సైతం ఘనంగా అలంకరించారు మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలతో వ్రతాన్ని పట్టణంలో పలుచోట్ల అలంకరించారు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారి రథోత్సవంలో పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డిని హత్య చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి




**చౌడేపల్లి ప్రతినిధి ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్**

పలమనేరు నియోజకవర్గం వి. కోట మండలం ఆంధ్రజ్యోతి విలేఖరి ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకుడు జగన్మోహన్ రెడ్డిని హత్య చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులు కోరారు ఈ మేరకు పట్టణంలో నిరసన వ్యక్తం చేశారు.అందరికీ మంచిగా ఉంటూ వాస్తవాలను వెలికి తీసే ప్రయత్నంలో కక్ష కట్టిన కొందరు రౌడీషీటర్లు తెల్లవారుజామున వాకింగ్ కోసం వెళు_న్న జగన్మోహన్ రెడ్డిని అతి కిరాతకంగా నరికి చంపడం అనాగరికమన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ పిల్లర్గా గుర్తింపబడే జర్నలిస్టులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు. ఎస్సీ ఎస్టీ బీసీ కమిషన్ విధంగా జర్నలిస్టులకు కూడా కమిషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజా, రామారావు ,గోవిందయ్య, సుధీర్,కూరపర్తి శ్రీనివాసులు, మురళి, లీలా కుమార్, దేవేంద్ర ,అశోక, ఇస్తా రామన్న, ఉత్తరాది హరిప్రసాద్, వెంకటేష్, జై కుమార్ ,శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# వి.కోట ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి హత్య బహుజన సేన ఆధ్వర్యంలో నిరసన, డిమాండ్లు

**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 28,**



1. ఘటన: చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం వీకోట మండలం ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి గారిని అత్యంత కిరాతకంగా హత్య చేశారు.

2. కొవ్వొత్తుల ర్యాలీ: 28-04-2026 సోమవారం రాత్రి కుప్పంలో బహుజన సేన ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు.

3. పాల్గొన్నవారు:- బహుజన సేన నాయకులు: రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప, జిల్లా అధ్యక్షులు బుర్ర సతీష్, కుప్పం నియోజకవర్గ అధ్యక్షులు డా. మహేష్ కుమార్, జిల్లా కార్యదర్శి నాగరాజులు, శాంతిపురం మండల ఇన్చార్జి వెంకటేష్, మండల కార్యదర్శి గణేష్, ఆటో యూనియన్ లీడర్ సుబ్రమణి, అరుల్దాస్, ఉదయ్

- జర్నలిస్టులు: ప్రైమ్ నైన్ టీవీ రిపోర్టర్ రామచంద్రప్ప, ఎల్లో సింగం న్యూస్ పేపర్ కిరణ్, ఎక్స్ప్రెస్ న్యూస్ రిపోర్టర్ కృష్ణంరాజు, కురుక్షేత్రం విలేకర్ మధు

4. బహుజన సేన డిమాండ్లు:

- డా. మహేష్ కుమార్: "నిజాలు రాసినందుకే హత్య చేశారు. ఇది ప్రజాస్వామ్యంపై దాడి. అసలు దోషులను వెంటనే అరెస్ట్ చేసి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలి."
- ప్రభుత్వానికి విజ్ఞప్తి: బాధిత కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్గ్రేషియా + ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి.
- హెచ్చరిక: ప్రభుత్వం స్పందించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని ప్రకటించారు.
- జర్నలిస్టుల రక్షణ: జర్నలిస్టుల రక్షణ చట్టం వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు.
- న్యాయం కోసం: నిందితులను చట్ట ప్రకారం విచారించి శిక్షించాలని బహుజన సేన డిమాండ్ చేస్తోంది.

5. నివాళి కార్యక్రమం: జగన్మోహన్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాల వేసి, కొవ్వొత్తులు వెలిగించి 2 నిమిషాలు మౌనం పాటించారు.

గమనిక: చట్ట ప్రకారం నిందితులను అరెస్ట్ చేసి, కోర్టు ద్వారా విచారణ జరిపి శిక్షించాలని న్యాయ వ్యవస్థ సూచిస్తుంది.

జగన్మోహన్ రెడ్డి గారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# ఘనంగా ప్రారంభమైన వేసవి విజ్ఞాన శిబిరాలు



**అనంతపురం / పెద్దపప్పూరు, ఏప్రిల్ 28,(రిపబ్లిక్ న్యూస్):** పెద్దపప్పూరు శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరాలు2026 మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మాధవ్ శిబిరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా హనీఫ్ పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారిణి కె. చంద్రకళ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

**పుస్తక పఠనం ద్వారా జ్ఞానం, ఆలోచనా శక్తి అభివృద్ధి**

ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ పుస్తకాలు మన జీవితానికి మంచి మిత్రులని పేర్కొన్నారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞానం పెరుగడంతో పాటు ఆలోచనా శక్తి అభివృద్ధి చెందుతుందని, విద్యార్థులు చదువులో మెరుగైన ఫలితాలు సాధించాలంటే పఠనాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.

**చదవడం వల్ల వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుంది**

రిసోర్స్ పర్సన్ హనీఫ్ మాట్లాడుతూ ప్రతి రోజు కొంత సమయం పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కథలు, జీవిత చరిత్రలు, విజ్ఞాన శాస్త్ర పుస్తకాలు, నైతిక విలువల పుస్తకాలు చదవడం వల్ల వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ శిబిరాలలో కథా రచన, సృజనాత్మక రచనలు, పద్యరచన, కథావాచనం, విద్యార్థుల ప్రతిభ ప్రదర్శన వంటి పలు వినూత్న కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, వ్యక్తీకరణ సామర్థ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారిణి చంద్రకళ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విలేకరిని హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### కలెక్టర్ ఎస్పీలకు విన్నవించిన ఏపీయూడబ్ల్యూజే



**రిపబ్లిక్ క్రైమ్, ఏప్రిల్ 28,పుట్టపర్తి / శ్రీ సత్య సాయి**
చిత్తూరు జిల్లా వీ. కోట పట్టణంలో ఏబీఎన్ ఆంధ్ర జ్యోతి దినపత్రిక రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డిని అత్యంత దారుణంగా హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఏపీయూడబ్ల్యూజే శ్రీ సత్యసాయి జిల్లా శాఖ తరపున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ లకు మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. చిత్తూరు జిల్లాలో శ్రీగంధం మాఫియా పై జగన్మోహన్ రెడ్డి ఇటీవల వార్తలు వ్రాయడంతో ఇది జీర్ణించుకోలేని వ్యక్తులే జగన్మోహన్ రెడ్డిని హత్య చేసినందున, ఈ హత్య పై లోతుగా దర్యాప్తు చేసి ఇందుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. మీడియా స్వేచ కోసం భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు జరగకుండా జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే విలేకరి జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సి. పుల్లయ్య, కార్యదర్శి డి.బాబు, ఐజేయూ కౌన్సిల్ సభ్యులు ఎ.శ్రీనివాసులు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు మురళి, జిల్లా సహాయ కార్యదర్శి కుల్లాయప్ప, సీనియర్ పాత్రికేయులు శంకర్, వంశీ కృష్ణ, పెద్దన్న, రామాంజనేయులు, శివ, మహేష్, రమణ, వెంకటేశు, చలపతి, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బీపీసీల్ ఆకస్మికంగా తనిఖీ.

### జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్



**గుత్తి ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి పట్టణంలోని కర్నూల్ రోడ్డు ఉన్న బిపిసిల్ జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. స్టాక్ వివరాలు మరియు సరఫరా ఏవిధంగా చేస్తున్నారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరము డిపో 24 గంటలు రన్ చేయాలని ఆదేశాలు జారీ చేసారు. మరియు ఫిల్లింగ్ డిపోను కూడా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమము లో డిప్యూటీ తహసీల్దార్ సూర్యనారాయణ, ఆర్ ఐ హనుమాన్ ప్రసాద్ బాలరాజు వీఆర్వో మరియు బీపీసీఎల్ డిపో మేనేజర్ జయరామన్ గారు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో మృతి

**గుత్తి ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి మండలం బేతాపల్లి గ్రామానికి చెందినటువంటి బోయ గడ్డ శ్రీనివాసులు మంగళవారం ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగలడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శ్రీనివాసులు ఇంటిలో నిచ్చెన ఎక్కి విద్యుత్ పని పూర్తి చేసి నిచ్చెన మీద కిందికి సమయంలో విద్యుత్ తీగ తగిలిన వెంటనే ఒకేసారిగా పైనుంచి కిందిపడ్డాడు గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.



# గూగుల్ డేటా సెంటర్ ప్రారంభించడం ఒక చారిత్రాత్మక ఘట్టం

### డేటా సెంటర్ తీసుకువచ్చిన సీఎంకి, మంత్రికి అభినందనలు

### వేసవిలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా అమలుకు చర్యలు

### రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**అనంతపురం ప్రతినిధి,ఏప్రిల్ 28,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో గూగుల్ డేటా సెంటర్ ప్రారంభించడం ఒక చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో మంత్రి పయ్యావుల కేశవ్ ప్రెస్ మీట్ నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గూగుల్ డేటా సెంటర్ ప్రారంభించడం ఒక చారిత్రాత్మక ఘట్టమని, దీనివల్ల భవిష్యత్ తరాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రానికి గూగుల్ డేటా సెంటర్ సంస్థను తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి లోకేష్ చేసిన కృషిని మంత్రి అభినందించారు. ఉమ్మడి రాష్ట్రంలో హైటెక్ సిటీ నిర్మించడం ద్వారా ఐటీ రంగంలో తెలుగు జాతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ, డేటా సెంటర్ల ద్వారా అదే విధమైన మార్పు రాబోతుందన్నారు. రాష్ట్రంలో క్వాంటం టెక్నాలజీ, డేటా సెంటర్ల ఏర్పాటుతో రాబోయే 20 ఏళ్లలో ఎక్కడ ఉద్యోగ అవకాశాలకు ప్లాట్ఫారంగా మారుతుందన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అమరరాజా వంటి పరిశ్రమలు రాష్ట్రం వదిలి వెళ్ళిపోయాయని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రెడిట్ కోసం కాకుండా అభివృద్ధి కోసం పనిచేస్తున్నారన్నారు. తమ ప్రభుత్వంలో వస్తున్న ప్రాజెక్టుల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనని, ఎకో సిస్టం క్రియేట్ చేస్తామన్నారు. అన్ని విషయాల్లోనూ తమ లక్ష్యాన్ని సాధించి తీరుతామన్నారు.

**వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి**

వేసవి చాలా తీవ్రంగా ఉందని, వేసవిలో త్రాగునీటి సరఫరాపై అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో శ్రీరామరెడ్డి తాగునీటి పథకం, శ్రీ సత్యసాయి వాటర్ బోర్డు స్కీమ్, సిపిడబ్ల్యూ స్కీమ్స్, గ్రామస్థాయిలో పథకాల గురించి అనలైజ్ చేసామన్నారు. జిల్లాలో శ్రీ సత్యసాయి తాగునీటి పథకానికి సంబంధించి విద్యుత్ శాఖకు దాదాపు రూ. 310 కోట్ల బకాయిలు ఉన్నాయని, అలాగే ఉద్యోగుల జీతాల కోసం మరో రూ. 30 కోట్ల బకాయిలు ఉన్నాయన్నారు. పిఏబిఆర్ వద్ద పంపింగ్ కేంద్రాలలో మోటార్ల నిర్వహణ అధ్వాన్నంగా ఉందని, స్టాండ్‌బై మోటార్లు కూడా అందుబాటులో లేకపోవడం వల్ల నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, పీఏబీఆర్ డ్యామ్ వద్ద మోటార్ల మరమ్మతుల కోసం తక్షణమే రూ. 3.5 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. తాగునీటి మరియు విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి మూడు శాఖలతో (తాగునీటి, విద్యుత్, మరియు పంచాయతీ రాజ్) కలిపి ఒక ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో పైపులు పగిలినా లేదా విద్యుత్ సమస్యలు తలెత్తినా గంట వ్యవధిలోనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లను బాధ్యులను చేస్తూ 'ఫస్ట్ రెస్పాన్స్' వ్యవస్థను తీసుకువచ్చామన్నారు. వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని, పంపింగ్ సమయాన్ని పెంచాలని అధికారులను ఆదేశించామన్నారు. ఎక్కడైనా 18 గంటల పంపింగ్ ఉంటే దానిని 20 గంటలకు, 20 గంటలు ఉన్న చోట 22 గంటలకు పెంచాలని సూచించామన్నారు.

**విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలి**

సత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకాల్లో ఎలక్ట్రికల్ మరియు పైపులైన్ల మరమ్మతుల కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయాలని, స్టాండ్‌బై మోటార్లను సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ఎల్ నినో ప్రభావంతో ఎండలు పెరిగే అవకాశం ఉన్నందున, జూన్ వరకు అవసరమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని తెలిపారు. కంట్రోల్ రూమ్ నంబర్లను ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. గత ప్రభుత్వ కాలం నుండి పేరుకుపోయిన సుమారు రూ. 300 – 400 కోట్ల బకాయిల వల్ల వ్యవస్థ బలహీనపడిందని, ముఖ్యంగా కార్మికుల జీతాలు, కనీస నిర్వహణ ఖర్చుల కోసం సుమారు రూ. 40 కోట్లు విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. పంచాయతీ రాజ్, సచివాలయ వ్యవస్థ, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భూగర్భ జలాలు తగ్గిపోతున్న తరుణంలో, రిజర్వాయర్లలో నీటి నిల్వలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, భవిష్యత్తు అవసరాల కోసం 'సబ్ సర్ఫేస్ చెక్ డ్యామ్'ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు

# సీమ ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదు

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**శ్రీ సత్యసాయి ప్రతినిధి, ఏప్రిల్ 28,(రిపబ్లిక్ న్యూస్):** రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత వైఎస్సార్‌సీపీకి లేదని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. రాయలసీమకు సాగు, త్రాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించగల నాయకత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిదేనని స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ పాలనలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పోలవరం సహా కీలక సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. రాయలసీమ రైతులకు ఉపయోగపడాల్సిన ప్రధాన ప్రాజెక్టులు నిలిచిపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు.
గత ఐదేళ్లలో రాయలసీమ అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన కృషి ఏమిటో ప్రజలకు చెప్పాలని ఆమె ప్రశ్నించారు. సాగునీటి సమస్యల పరిష్కారంలో విఫలమైన నాయకులు ఇప్పుడు విమర్శలు చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలను రాయలసీమ జిల్లాలకు తీసుకువచ్చి పలుమార్లు చెరువులు నింపిన చరిత్ర కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. అనంతపురం, సత్యసాయి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల జిల్లాలకు సాగునీటి సదుపాయాలు మెరుగుపడేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. రైతు సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకున్న కూటమి ప్రభుత్వం హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమను అభివృద్ధి చేయడానికి బడ్జెట్‌లో రూ.30 వేల కోట్లు కేటాయించిందని గుర్తు చేశారు. అదేవిధంగా 'అన్నదాత సుఖీభవ' పథకం కింద ప్రతి ఏడాది రైతులకు రూ.20 వేల పంట పెట్టుబడి సాయం అందజేస్తోందన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులను ప్రోత్సహిస్తూ ఎస్సీ రైతులకు 100 శాతం, ఇతరులకు 90 శాతం రాయితీతో అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఎకరాకు నీరు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. రాయలసీమ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పునరుద్ఘాటించారు.

# జిల్లాలో పెట్రోల్, డీజిల్ ఇంధన నిల్వలు ఉన్నాయి

### నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవు :జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

### పెట్రోల్ బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం ఏప్రిల్ 28,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో పెట్రోల్ డీజిల్ నిల్వలు ఆశాజనకంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగాఅనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం జిల్లాలో డీజిల్, పెట్రోల్ సరఫరా, ప్రస్తుత పరిస్థితులపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

**నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవు**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరాకు సంబంధించి ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. జిల్లాలో ఇంధన నిల్వలు ఆశాజనకంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం సాధారణ సేల్స్ కన్నా 25 శాతం అదనంగా పెట్రోల్ డీజిల్ అమ్మకాలు అవుతున్నాయన్నారు. జిల్లాలో సోమవారం పెట్రోల్ 750 కిలోలీటర్లు అందుబాటులో ఉండగా, ప్రస్తుతం 984 కిలోలీటర్ల పెట్రోల్ నిల్వ ఉందని, ఇది సగటు వినియోగం ప్రకారం కనీసం 4 రోజులకు సరిపోతుందన్నారు. డీజిల్ కు సంబంధించి జిల్లాలో సోమవారం 784 కిలోలీటర్ల ఉండగా, ఈరోజు 947 కిలోలీటర్ల డీజిల్ అందుబాటులో ఉందని, ఇది కనీసం రెండున్నర రోజులకు సరిపోతుందన్నారు. జిల్లాలో ఇంధనం కొనుగోలు తగ్గాయని, స్టాక్ అందుబాటు పెరిగాయని, స్టాక్ పెంచుకుంటూ పోతామన్నారు. జనాల్లో ప్యానిక్ భయం కొంతవరకు తగ్గిందని అర్థమవుతుందన్నారు. సోమవారంతో పోలిస్తే ఇంధన నిల్వలు గణనీయంగా పెరిగాయని, ఇంధన సరఫరా నిరంతరంగా కొనసాగుతోందన్నారు. సోమవారం 16 పంపులు డ్రైడ్ అప్ అయ్యాయని వాటిలో ఇండెంట్ పెట్టిన 8 గం.ల లోపు స్టాక్ రావడం జరుగుతోందని అన్నారు. మంగళవారం నివేదిక మేరకు 9 పంపులు డ్రైడ్ అప్ అయ్యాయని, వాటిల్లో సాయంత్రంలోపు ఇంధనం అందుబాటులో ఉంచేందుకు ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. స్టాక్ ఇంకనూ 10 నుండి 20 శాతం ఉండగానే పెట్రోల్ బంకులు ఇండెంట్ పెట్టమని చెబుతున్నామన్నారు. పెట్రోల్, డీజిల్ ప్రతి ఒక్కరికి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పెట్రోల్ బంకుల్లో ఎటువంటి అక్రమాలు జరగకుండా తహశీల్దార్ల ద్వారా నిరంతరం తనిఖీలు చేయిస్తున్నామన్నారు. పెద్ద పరిశ్రమలు, లాజిస్టిక్ సంస్థలు రిటైల్ బంకుల నుండి కాకుండా నేరుగా కంపెనీల నుండే ఇంధనాన్ని తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇంధన సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా చూసేందుకు గుత్తి, గుంతకల్ మరియు కడపలోని ఆయిల్ ప్లాంట్ల వద్ద ముగ్గురు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను నియమించామన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సిబ్బంది మరియు వీఆర్వోలు నిరంతరం పర్యవేక్షిస్తారన్నారు. ఇంధన సరఫరాకు సంబంధించి ఏదైనా ఇబ్బందులు ఎదురైతే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలన్నారు. కంట్రోల్ రూమ్ కు 96 కాల్స్ రావడం జరిగిందని, వాటికి అధికారులను సిబ్బందిని అప్రమత్తం చేశామని, ఫిర్యాదుదారులకు అవగాహన కల్పించమని, ప్రస్తుతం ప్యానిక్ భయం తగ్గించగలిగామన్నారు. ప్రజలు ఆందోళనతో అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవడం తగ్గించాలని, ప్రస్తుతం ప్యానిక్ బయింగ్ తగ్గుముఖం పట్టిందన్నారు. నిల్వ ఉంచుకోవడం వలన అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తి చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

**మొత్తంలో కొనుగోలు చేసే వారిపై నిఘా**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సరఫరా సాధారణంగా ఉందన్నారు. అన్ని పెట్రోల్ బంకుల్లో తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలు అనవసరంగా భయాందోళనలకు గురికావద్దని, అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవద్దన్నారు. అన్ని పెట్రోల్ బంకుల వద్ద పోలీసులు, రెవెన్యూ (విఆర్ఓ) సిబ్బందిని నియమించామని, నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేసే వారిపై సిసిటివి కెమెరాల ద్వారా నిఘా ఉంచడం జరుగుతోందన్నారు. పెట్రోల్ బంకు యాజమాన్యాలు ఇంధనాన్ని అధిక ధరలకు అమ్మడం లేదా బ్లాక్ మార్కెటింగ్ చేయడం వంటి పనులు చేయకూడదని, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియాలో పాత ఫోటోలు, వీడియోలను పెట్టి పెట్రోల్ కొరత ఉన్నట్లు తప్పుడు వార్తలు ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే 6 మందికి నోటీసులు కూడా జారీ చేశామన్నారు. సాధారణ బంకుల్లాగే పోలీస్ పెట్రోల్ బంకులో కూడా స్టాక్ అందుబాటులో ఉంది మరియు ప్రజలకు పంపిణీ జరుగుతోందన్నారు. ఇంధన కొరత లేదు, కాబట్టి ప్రజలు పుకార్లను నమ్మవద్దని మరియు శాంతిభద్రతలకు సహకరించాలన్నారు.
ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధి

## ఇంధన కొరతపై వదంతులు నమ్మవద్దు: దేవనకొండ తహశీల్దార్ సుదర్శన్

**దేవనకొండ ఏప్రిల్ 28 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మండలంలో పెట్రోల్, డీజిల్ కొరతపై వ్యాప్తి చెందుతున్న వదంతులను ప్రజలు నమ్మవద్దని తహశీల్దార్ సుదర్శన్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన దేవనకొండలోని హెచ్పీసీఎల్ పెట్రోల్ బంకును తనిఖీ చేసి ఇంధన నిల్వల పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగా బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని వెల్లడించారు.సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని ఆయన తెలిపారు.కొరతపై వస్తున్న వార్తలు అసత్యమని స్పష్టం చేశారు.ప్రజలు అపోహలకు లోనవకుండా అధికారిక సమాచారాన్నే నమ్మాలని సూచించారు.ఇటీవల కొన్ని ప్రాంతాల్లో వదంతులువేగంగా వ్యాపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు.అవసరానికి మించి ఇంధనం కొనుగోలు చేయడం జరుగుతోందని చెప్పారు.ఇది సరైన పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు.భయంతో పెట్రోల్, డీజిల్‌ను ఇళ్ల వద్ద నిల్వ చేయడం ప్రమాదకరమని తెలిపారు.ఇలాంటి చర్యలు అగ్ని ప్రమాదాలకు దారి



తీయవచ్చని హెచ్చరించారు.ప్రజలు జాగ్రత్తగా ఉండాలనిసూచించారు.అవసరానికి తగినంత మాత్రమే ఇంధనం వినియోగించాలని అన్నారు.ఇంధన సరఫరా నిరంతరం కొనసాగుతోందని అధికారులు తెలిపారు.బంకుల్లో నిల్వలను క్రమం తప్పకుండా పరిశీలిస్తున్నామని చెప్పారు.ఎక్కడైనా కొరత ఏర్పడే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.నిబంధనలు ఉల్లంఘిస్తూ ఇంధనాన్ని నిల్వ చేసే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.అవసరమైతే దాడులు నిర్వహించి తనిఖీలు చేస్తామని తెలిపారు.ప్రజలు వదంతులను నమ్మకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.సమాజంలో శాంతి భద్రతలు కాపాడటం అందరి బాధ్యత అని అన్నారు.
తప్పుడు ప్రచారాలను వ్యాప్తి చేయవద్దని కోరారు.ప్రభుత్వం ప్రజలకు అవసరమైన ఇంధనాన్ని అందించడానికి కట్టుబడి ఉందని తెలిపారు.సరఫరా వ్యవస్థ పటిష్టంగా ఉందని చెప్పారు.అందువల్ల ఎలాంటి ఆందోళన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ప్రజలు ప్రశాంతంగా ఉండి సహకరించాలని కోరారు.
అధికారుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.
అందరూ కలిసి క్రమశిక్షణ పాటిస్తే సమస్యలు ఉండవని అన్నారు.ప్రజల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.వదంతులను పక్కనపెట్టి నిజమైన సమాచారాన్ని మాత్రమే నమ్మాలని సూచించారు.
దేవనకొండలో ఇంధన సరఫరా సజావుగా కొనసాగుతోందని మరోసారి స్పష్టం చేశారు.

# దేవనకొండలో డీజే సౌండ్ సిస్టమ్స్‌పై కఠిన నిషేధం

## : సీఐ వేణుగోపాల్



**దేవనకొండ ఏప్రిల్ 28 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మండలంలో డీజే సౌండ్ సిస్టమ్స్ వినియోగంపై పోలీసులు కఠిన నిషేధం విధించారు. ఈ విషయాన్ని సీఐ వేణుగోపాల్ వెల్లడించారు. ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.పండుగలు,వివాహాలు, శుభకార్యాల సందర్భాల్లో అధిక శబ్దంతో డీజేలు వినియోగించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఇది ఇబ్బందికరంగా మారుతోందన్నారు. అందువల్ల ముందస్తు చర్యగా డీజే సిస్టమ్స్‌పై పూర్తిస్థాయి నిషేధం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.అనుమతి లేకుండా డీజేలు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. అవసరమైతే పరికరాలను స్వాధీనం చేసుకుని, నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. రాత్రి వేళల్లో అధిక శబ్దంతో కార్యక్రమాలు నిర్వహించడాన్ని పూర్తిగా నిషేధించామని తెలిపారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని, చట్టాలను గౌరవించాలని సీఐ వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతల పరిరక్షణ అందరి బాధ్యత అని గుర్తు చేశారు. సంప్రదాయ పద్ధతుల్లో వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు.ఈ నిషేధాన్ని కచ్చితంగా అమలు చేయడానికి ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు వివరాలు తెలియజేస్తామని చెప్పారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ప్రజల సంక్షేమమే పోలీసుల లక్ష్యమని, అందరూ సహకరిస్తే దేవనకొండలో శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతాయని సీఐ వేణుగోపాల్ తెలిపారు.

# వైసిపి ఆధ్వర్యంలోడోన్ పట్టణంలో పెట్రోల్ డీజిల్ కొరతపై నిరసన



**డోన్ ప్రతినిధి, ఏప్రిల్ 28,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల జిల్లాడోన్ పట్టణంలో పెట్రోల్ డీజిల్,కొరత పై వైసిపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ,కృత్రిమ కొరతను తొలగించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు , ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి , నంద్యాల జిల్లా యూత్ విభాగం ఉపాధ్యక్షులు గజేంద్రనాథ్ రెడ్డి ,పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి ,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ , మండల అధ్యక్షుడు సోమేశ్ యాదవ్ , జడ్పీటీసీ రాజ్ కుమార్ , మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామచంద్రుడు , అబ్దుల్లా , దొరపల్లె చిరంజీవి , కుమ్మరి రాజు పాలుట్ల రఘురామ్, కటిక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

## పెట్రోల్ డీజిల్ ధరలను పెంచుతామన్న నిర్ణయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి డిమాండ్ చేశారు

**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్ 28,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
రెవల్యూషన్ సోషలిస్ట్ పార్టీ =ూా.పేద ప్రజలపై భారాన్ని మోపితే.చూస్తూ ఊరుకోమని దశల వారి కార్యక్రమాలకు సిద్ధమవుతామని రెవల్యూషన్ సోషలిస్ట్ పార్టీ ళి=ూారి నంద్యాల జిల్లా కన్వీనర్ సుబ్బరాయుడు కో కన్వీనర్ ప్రభాకర్ హెచ్చరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలను ఎండగడుతూ స్థానిక నంద్యాల పట్టణంలో నూనెపల్లి సర్కిల్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.. అదేవిధంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గత కొద్దిరోజుల కిందట గ్యాస్ అందడం లేదని సామాన్య ప్రజలు నడ్డి విడిచింది తెలిసిన సంగతే అని అన్నారు. గంటల తరబడి సామాన్య ప్రజలు వేచి ఉండడం మర్చిపోవడానికి ముందే ఇప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూకమ్మడిగా పెట్రోల్





డీజిల్ అందుబాటులోకి తేకపోవడం వలన రైతులు ఆటో కార్మికులు సామాన్య ప్రజానీకం మొత్తం గంటలు తరబడి వేచియుండి పెట్రోల్ డీజిల్ కొనుగోలు చేసి తీసుకుపోవడానికి ఆటో కార్మికులైతేనేమి రైతులేమి ప్రజానీకం మొత్తం పెట్రోల్ బంకుల ఎదుట 24 గంటలు పడిగాపులు కాచే దుస్థితి తీసుకొచ్చారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే సామాన్య ప్రజల నడ్డి విడిచే విడిచి కడుపు కొట్టే విధానాన్ని నిస్క్రమించుకొని రైతులకు ఆటో కార్మికులకు సామాన్య ప్రజలకు పెట్రోల్ డీజిల్ అందుబాటులోకి తేవాలని వారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఏదైనా సమస్య జరుగుతే కేవలం సామాన్య ప్రజానీకం ఇబ్బంది పడుతుంది తప్ప అన్నీ ఉన్నా బడా బాబులకి ఇబ్బంది లేదు కాబట్టి సామాన్య ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ ఏదైతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను రెవల్యూషన్ సోషలిస్ట్ పార్టీ =ూా గా పేద సామాన్య ప్రజల కోసమై నిత్యం పోరాటాలకు సన్నిద్ధమైందని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు మున్ని, వాజీదా.జిల్లా నాయకులు సుబ్బయ్య, భాష. గుర్వయ్య.సంతోష్మ,ఖాదర్ సుశీల తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో టిడిపి సీనియర్ నేత మృతి



**ఎమ్మిగనూరు ,ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్ )**
ఎమ్మిగనూరు పట్టణంలోని పంపన్న గౌడ్ కాలనీలో నివసిస్తున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బోయ చంద్ర గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడ్డారు వైద్య సేవలు అందించినప్పటికీ కోలుకోలేక మంగళవారం ఉదయం స్వగృహంలో మృతి చెందారు. ఆయన పార్థివదేహాన్ని ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు చంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ బోయ చంద్ర గారి మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే, ఆయన మరణంపై తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులను కలుసుకుని ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు, భాస్కర్ల చంద్రశేఖర్ ఏఎంసీ చైర్మన్ మల్లయ్య,నజీర్ అహ్మద్ పట్టణ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో సీజ్ చేసిన కర్ణాటక మద్యం ను అమ్మిన డోన్ ఎక్సైజ్ సీఐ వరలక్ష్మిని సర్వీస్ నుండి రిమూవ్ చేయాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్. రంగ నాయుడు డిమాండ్

**డోన్ ప్రతినిధి, ఏప్రిల్ 28,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల జిల్లా డోన్ సబ్ డివిజన్ పరిధిలోని ఎక్సైజ్ సీఐ చేయగా విధులు నిర్వహిస్తున్న వరలక్ష్మి డోన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో సీజ్ చేయబడిన కర్ణాటక మద్యం బాటిల్స్ 379 సోమనాథ్ అనే వ్యక్తి 26వ తేదీ రాత్రి సుమారు పదకొండు గంటల సమయంలో ూజూ 26ూషె 0972 కారులో అక్రమంగా తరలిస్తున్నటువంటి సందర్భంలో డోన్ పట్టణ పరిసర ప్రాంతాలలో చాకరేవు మిట్ట దగ్గర డోన్ పట్టణ పోలీసులు వాహనాలుతనిఖీ చేస్తుండగా అక్కడ పట్టుబడింది అందులో గల వ్యక్తిని విచారించగా డోన్ పట్టణ సీఐ వరలక్ష్మి స్వయంగా అమ్మడం జరిగిందని. పోలీసులకు తెలిపారు ఈ విషయాన్ని విచారణ చేసి డోన్ పోలీసులు వరలక్ష్మి మీద పట్టుబడిన సోమనాథ్ మీద క్రైమ్ సీసీ నెంబర్ 54 /2026 కేసు నమోదు చేశారని కావున ఇంత పెద్ద నేరానికి పాల్పడిన డోన్ ఎక్సైజ్ వరలక్ష్మి ని సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు డిమాండ్ చేశారు. డోన్ పట్టణంలో నక్క రామన్న భవన్ లో జిల్లా





కార్యదర్శి ఎన్. రంగ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు కే. రాధాకృష్ణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.పులి శేఖర్. వీ.పుల్లయ్య ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శికే.మనోహర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్ సబ్ డివిజన్లో సిఐ వరలక్ష్మి గారు వచ్చినటువంటి తర్వాత అనేక బెల్ట్ షాపు నిర్వహించి ఒక్కొక్క బెల్ట్ షాపు యజమానితో 50 వేల రూపాయలు అక్రమంగా వసూలు చేశారని ఇలాంటి అవినీతి ఆరోపణలు ఉన్న సిఐ గారి మీద ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఇలాంటి నేరానికి పాల్పడ్డారని వారు ఆరోపణ చేశారు. స్టేషన్ హౌస్ సరిగా ఉండి అక్రమంగా కర్ణాటక నుంచి మద్యాన్ని సీజ్ చేసినటువంటి ప్రాపర్టీని ఇతరులకు అమ్మ ధైర్యం వచ్చింది అంటే దీని వెనక ఇంకా ఎవరెవరు హస్తముందో వాటి పైన కూడా ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారన్నారు. పట్టణంలో వైన్ షాపు దగ్గర వాటర్ ప్యాకెట్లు అమ్ముకునే వారి నుండి కూడా మామూలు వసూలు చేసే నీచ స్థాయికి సిఐ దిగజారడం సిగ్గుచేటు అని వారు విమర్శించారు. ఈ విషయంపై జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ రవికుమార్ కి ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు. ఈ సంఘటనలో నిష్పక్షపాతంగా వ్యవహరించినటువంటి. డోన్ డి.ఎస్.పి కి సిపిఐ తరఫున అభినందనలు తెలిపినట్లు వారు తెలిపారు.

# కేంద్రమంత్రి రాజీవ్ రంగన్ సింగ్‌తో వాకిటి భేటీ

## రాష్టానిక్రి రావాల్సిన సాయం తదితర అంశాల ప్రస్తావన



**హైదరాబాద్,ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.):** కేంద్రమంత్రి రాజీవ్ రంగన్ సింగ్‌తో వాకిటి శ్రీహరి భేటీ సందర్భంగా రాష్ట్రానికి రావాల్సిన సాయం తదితర అంశాలను ప్రస్తావించారు. రాజేంద్ర నగర్ లోని జాతీయ ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో కేంద్ర పశుసంవర్ధక పాడి పారిశ్రామికాభివృద్ధి మత్స్య శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌తో యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. మత్స్య శాఖ డైరెక్టర్ నిఖిల, పశు సంవర్ధక శాఖ అధికారి లక్ష్మీ నారాయణ తదితరులు ఆయన వెంట ఉన్నారు. పశు సంవర్ధక, పాడి, మత్స్య శాఖల్లో తెలంగాణ అమలు చేస్తున్న పథకాలను కేంద్రమంత్రికి మంత్రి వాకిటి శ్రీహరి వివరించారు. కేంద్రం నుంచి తెలంగాణకు సహకారం ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ను శాలువా, పూల బోకే, మెమోటెంతో ఘనంగా సన్మానించిన మంత్రి వాకిటి శ్రీహరి రాష్ట్రానికి కేంద్రం నుంచి కావలసిన సహకారం, ఆక్వా కల్చర్, లైఫ్ సైన్సెస్ లో ఇన్సూరెన్స్, మోపెడ్ కేటాయింపుల్లో న్యాయం వంటి పలు అంశాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.గోదావరి, కృష్ణా నదుల మధ్య ఉన్న 46 వేల పెద్ద చెరువులు, 26 వేల చిన్న చెరువులు, 100 రిజర్వాయర్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం కేంద్రం నుంచి వచ్చే నిధులను తీసుకు రావడంలో విఫల మయింది.రాజేంద్ర నగర్ లో ఉన్న ఎన్ఎఫ్‌డిసిని తరలించమని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. తరలింపుపై వస్తున్న ప్రచారంపై కేంద్రమంతి రాజీవ్ రంజన్ దృష్టికి మంత్రి వాకిటి శ్రీహరి తీసుకుపోయారు. దీనిని తరలించే ఆలోచన లేదని కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ తెలిపారు.

# నవ ధాన్యాల సాగుతో పెట్టుబడి ఆదా

## - ఏఓ పవన్ కుమార్



**బండి ఆత్మకూరు ఏప్రిల్ 28, (రిపబ్లిక్ న్యూస్):-** తొలకరి జల్లుల కంటే ముందుగా అదును చూసి నవ ధాన్యాల సాగు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ రైతులకు సూచించారు. మంగళవారం బండి ఆత్మకూరు మండలం, ఈర్నపాడు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆర్ఎస్‌కే, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బందికి ప్రకృతి వ్యవసాయం పై ఒక్క రోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నవధాన్యాల సాగువల్ల నేల సారవంతమవుతుందన్నారు.దీంతో ప్రధాన పంటలకు అవసరమైన పోషకాలు లభిస్తాయన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తాయని తెలిపారు. దీనివల్ల పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని చెప్పారు. దీంతో పాటు రైతులకు పెట్టుబడి ఆదా అవుతుందని ఆయన వివరించారు. ఈ దిశగా రైతులు అడుగులు వేసేలా వ్యవసాయ విస్తరణ సిబ్బంది అవగాహన కలిగించాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం, ఆధునిక విధానాలు తదితర అంశాల అంశాలపై అవగాహన కల్పించారు. రామ సుబ్బారెడ్డి అనే రైతు సాగుచేసిన పిఎండిఎస్ పంటను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది లక్ష్మయ్య, సాయి, హిమబిందు,చక్రి, మధు, రామకృష్ణ, అర్పత్, సుహాసిని, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఈశ్వరయ్య, శివకుమార్, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ బస్తిపాటి నాగరాజును మర్యాద పూర్వకంగా కలిసిన నూతన కమిషనర్



**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 28,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఎంపీ బస్తిపాటి నాగరాజును నగర పాలక సంస్థ నూతన కమిషనర్ చల్లా ఓబులేసు మర్యాద పూర్వకంగా కలిశారు... నగరంలోని ఎంపీ కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు,ఈ సందర్భంగా నగర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాల పై ఇరువురు చర్చించారు

# విలేఖరిని హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలి

## అనంతపురంలో జర్నలిస్టుల భారీ ర్యాలీ






**రిపబ్లిక్ క్రైమ్, ఏప్రిల్ 28, అనంతపురం**

చిత్తూరు జిల్లా వీ.కోట ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డిని శ్రీ గంధం మాఫియా దారుణంగా హత్య చేయడాన్ని అనంతపురం జిల్లా జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం సాయంత్రం జిల్లా ప్రెస్క్లబ్ నుంచి క్లాక్ టవర్ మీదుగా మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందున్న మహాత్మా గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతపురం నగర జర్నలిస్టులు ఐక్యంగా నల్ల బ్యాడ్జీలు ధరించి ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. సమాజంలో నాలుగో స్తంభమైన జర్నలిస్టులను హత్య చేయడం, భయభ్రాంతులకు గురిచేయాలని సంఘ విద్రోహ శక్తులు బరితెగించడం క్షమించరాని నేరమని, నిందితులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

**దురాగతాలు పునరావృతం కాకుండా చూడాలి**

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( ఏపీయూడబ్ల్యూజే) ప్రతినిధి, సీనియర్ నాయకులు, వార్త బ్యూరో ఇన్చార్జి రాచమల్లు భోగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, వాస్తవాలను రాసిన జర్నలిస్టులపై దాడులకు పాల్పడం, హత్యలు చేయడం అత్యంత దారుణమన్నారు. జర్నలిస్టులో వృత్తి ధర్మాన్ని నిర్వహించిన సందర్భంలో వారి పైన చర్యలు తీసుకోవడానికి చట్టపరంగా వెళ్లొచ్చని, సంబంధిత యాజమాన్యాలకు తెలియజేయవచ్చని, అలా కాకుండా పట్టపగలు నడిరోడ్డు పైన కిరాతకంగా హత్యలకు పాల్పడం చూస్తుంటే ఈ సమాజం ఎటుపోతోందన్న ప్రశ్న తలెత్తుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం నిందితులను కఠినంగా శిక్షించే భవిష్యత్తులో ఇలాంటి దురాగతాలు పునరావృతం కాకుండా చూడాలనిపించారు.

**దోషులను చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్**

ఏపీయూడబ్ల్యూజే అనంతపురం జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ మాట్లాడుతూ, జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డి హత్య అత్యంత కిరాతకమని, దోషులను చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులో వార్తలు రాయడం సహజమని, ప్రజాప్రయోజనాలు దృష్ట్యా వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తుంటారని, అటువంటి వారిని చట్టబద్ధంగా ఎదుర్కోకుండా, సంఘవిద్రోహ శక్తులు హత్యోదంతాలకు పాల్పడం క్షమించరాని నేరమన్నారు.

**హత్యపై సిఐడితో ఎంక్వయిరీ జరిపించాలని డిమాండ్**

ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే పి. కుమార్ మాట్లాడుతూ, వీ.కోట ఘటనలో హంతకులను కఠినంగా శిక్షించాలని, జర్నలిస్టుల రక్షణకు సరైన చట్టాలు తేవాలని, జగన్మోహన్ రెడ్డి హత్యపై సిఐడితో ఎంక్వయిరీ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టపరంగా నిందితులకు జీవిత ఖైదు విధించడం, లేదా ఉరిశిక్ష విధించడం అంటే కఠిన శిక్షలు వేయాలని డిమాండ్ చేశారు.

**ప్రభుత్వం సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్**

ప్రజాశక్తి రిపోర్టర్ రవిచంద్ర మాట్లాడుతూ, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ ఆదుకోవాలని, ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. హంతకులను వదిలిపెట్టకుండా పోలీసు శాఖ ప్రభుత్వం సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సభ్యుడు సనప రామకృష్ణ, స్టేట్ కౌన్సిల్ సభ్యులు రంగారెడ్డి స్టేట్ కౌన్సిల్ సభ్యులు రంగారెడ్డి రంగారెడ్డి, పూలశెట్టి చలపతి ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు రసూల్, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగేంద్ర నాథ్ రెడ్డి, సామ్నా నాయకులు చౌడప్ప, సామ్నా డేవిడ్, ఆంధ్రజ్యోతి బ్యూరో ఇన్చార్జి రామకృష్ణుడు, ఏబీఎన్ న్యూస్ ఛానల్ ప్రతినిధి సురేష్, సీనియర్ జర్నలిస్టులు ప్రభాకర్ నాయుడు, బికారి, జంబుల రమేష్ రెడ్డి, పెద్ద ఎత్తున ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి!

## - సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

**ఎమ్మిగనూరు, ఏప్రిల్, 28,(రిపబ్లిక్ న్యూస్ )**

క్రైస్తవ మతంలోకి మారిన దళితులకు ఎస్సి హోదా చెల్లదని, రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నదని, ఎస్సీలకు మాత్రమే మతం మారే మత స్వేచ్ఛ లేనప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14,15,25 లు ఎందుకున్నాయో అర్థం కావడం లేదని ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఏ.ఐ.సి.సి) రాష్ట్ర కార్యదర్శి డా.మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న లు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలోని హోసన్న మందిరం నందు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (యన్.సి.సి) జిల్లా కార్యదర్శి కదిరికోట వెస్లీ సునీల్, యూత్ ఫెలోషిప్ కో–ఆర్డినేటర్ యస్. ఉదయ్ కుమార్ ల ఆధ్వర్యంలో "రన్ ఫర్ జీసస్ సక్సెస్ మీట్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాస్టర్లు, దళిత,ప్రజా సంఘాల ప్రతినిధులు, దళిత క్రైస్తవ యువకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... ఈ తీర్పు దళితులను, కులపరమైన వేధింపులు, అత్యాచార హత్యలు చేసే అగ్రకుల దుర హంకారులకు అడ్డు అదుపు లేని అధికారాన్ని కల్పించడమే అవుతుందని మండిపడ్డారు.దళిత, గిరిజనులకు, ముస్లిం, క్రైస్తవ మైనార్టీలకు రక్షణ కల్పించాల్సిన న్యాయస్థానాలే ఇటువంటి అప్రజాస్వామిక రాజ్యాంగ వ్యతిరేక తీర్పులిస్తే!



వాళ్లకు రక్షణ ఎవరు అని ప్రశ్నించారు. మతం మారిన అగ్రకులాలకు ఈ.డబ్ల్యూ.ఎస్ ద్వారా విద్యా, ఉద్యోగ రంగాలలో 10 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నప్పుడు మతం మారిన దళితులకు మాత్రం 15 శాతం రిజర్వేషన్లు వర్తించవా! ఇది అగ్రకులాలకు, అణగారిన కులాలకు మధ్య చూపుతున్న వివక్షతగా భావిస్తున్నామన్నారు. గత 70 ఏళ్ల నుండి కేంద్ర ప్రభుత్వాలు నియమించిన బి.సి.కమిషన్, మండలి కమిషన్, మైనార్టీ కమిషన్, రంగనాథ్ మిశ్రా కమిషన్ ల నివేదికల ఆధారంగా దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా కల్పించాలన్నారు. నూతనంగా నియమించబడిన మాజీ సిజెఐ కె.జి.బాలకృష్ణన్ కమిషన్ నివేదికను వేగవంతంగా పూర్తి చేయించి బహిర్గత పరిచి సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించి దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో రాజకీయాలకతీతంగా దళిత క్రైస్తవులు హక్కుల కోసం రోడ్డుకెక్కి గర్జించే సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రెవ. జయరాజు బండెల,



యాకోబు, దాసు,జాన్ సామేల్, యోహాను, ఆనందరాజు, దానియేల్, ఆ షేర్ భూషణం, సేతు నాయక్, సుదర్శనం, ప్రవీణ్ కుమార్ మరియు దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు, ఉపాధ్యాయులు ఆరెకంటి భాస్కర్, పూలే అంబేద్కర్ ఐడియాలజీ కన్వీనర్ ఏసీ దేవదానం, ఉపాధ్యాయులు కె.రాజశేఖర్, దళిత క్రైస్తవ యువకులు యన్. తిలక్ రావు, సుందర్ సిన్హా, మద్రి ఏసెపు, కదిరికోట పీటర్,ఆర్.సి.యం చర్చి ప్రవీణ్, కొమ్మినేని ప్రేమ్ కుమార్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న ఉక్కిరి.. బిక్కిరి

## బండి ఆత్మకూరు మండల వ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో మోస్తారు వర్షం

## తడిసి ముద్దయిన ఆరబెట్టిన ధాన్యం -దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు







**బండి ఆత్మకూరు, ఏప్రిల్ 28, (రిపబ్లిక్ న్యూస్):-**

బండి ఆత్మకూరు మండల వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తారు వర్షం కురిసింది. దీంతో రైతన్నలు ఉక్కిరి.. బిక్కిరి అయ్యారు. ఉన్నపలంగా మండల వ్యాప్తంగా ఒకేసారి గాలి వానతో పాటు బీకరమైన శబ్దంతో ఉరుములు, మెరుపులు రావడంతో రైతన్నల్లో దిక్కుతోచని స్థితి నెలకొంది. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాల్లో వరి కోతలు పూర్తయినప్పటికీ నారాయణపురం, చిన్నదేవులాపురం, పెద్దదేవలాపురం, సంత జుటూరు, లింగాపురం, జిసి పాలెం, భోజనం, రామాపురం తదితర గ్రామాల్లో ఇంకా వరి కోతలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో కొందరు రైతులు అప్పటికప్పుడే ధాన్యం అమ్ముకున్నప్పటికీ మరికొందరు రైతులు ధాన్యం అమ్ముడవ్వక కలాల్లో ఆరబెట్టాల్సి వచ్చింది. అయితే కలాల్లో ఆరబెట్టిన ధాన్యం వర్షం దాటికి తడిసి ముద్దయింది. ప్రతిరోజు 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతూన్న నేపథ్యంలో ఒక్కసారిగా గాలి,వాన రావడంతో ఆరబెట్టిన ధాన్యం కుప్పలుగా చేసి టార్పాలిన్ పట్టాలు కప్పేందుకు కూడా అవకాశం ఇవ్వకుండా వర్షం కురవడంతో రైతులు తీవ్ర ఇబ్బంది పడాల్సి వచ్చింది. ఈ క్రమంలో రైతులు నాన అవస్థలు పడి అప్పటికప్పుడు టార్పాలిన్ పట్టాలు తెచ్చుకొని ధాన్యంపై కప్పి భద్రపరిచేలోపే ధాన్యం మొత్తం వర్షంలో తడిసింది. దీంతో బాధిత రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే వేల రూపాయల పెట్టుబడి పెట్టి పండించిన పంట చేతికి వచ్చేలోపే అకాల వర్షం రైతన్నను వెంటాడి వేధిస్తోంది. అకాల వర్షం కారణంగా తడిసి ముద్దయిన ధాన్యం రంగు మారితే దళారులు మరింత ధర తగ్గించి రైతన్నకు గిట్టుబాటు ధర అందకుండా చేస్తారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతన్నకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మహిళా బిల్లును ఆమోదించి తీరుతాం

## 40 ఏళ్లుగా విపక్షాలు అడ్డుకుంటూనే ఉన్నాయి

## వారణాసిలో ప్రధాని మోదీ




**వారణాసి,ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.** పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టడానికి తాము ఎంతగానో ప్రయత్నించామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కాంగ్రెస్, ఎస్పీ వంటి ప్రతిపక్ష పార్టీల నీచ రాజకీయాల వల్లే ఆ చట్టం అమల్లోకి రాకుండా ఆగిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు అభివృద్ధి చెందడం, అసెంబ్లీలు, పార్లమెంట్‌లకు రావడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదని..అందువల్లే 40 ఏళు గా ఈ బిల్లును అడ్డుకుంటూనే ఉన్నారని అన్నారు. తమ తప్పులు కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. మహిళా రిజర్వేషన్ అమలు చేయడానికి కృషి చేస్తూనే ఉంటామన్నారు. వారణాసిలో నిర్వహించిన సభలో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయడమనే మహా యజ్ఞం ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నానని..అందుకు మాతృమూర్తుల ఆశీస్సులు తీసుకునేందుకు వారణాసి వచ్చానని ప్రధాని పేర్కొన్నారు. ఈ బిల్లును తేవడానికి చేస్తున్న ప్రయత్నాల్లో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని..ఇది రాజకీయ పార్టీల కోసం తెచ్చింది కాదని అన్నారు. సాధారణ కుటుంబాల మహిళలు పార్లమెంటు, అసెంబ్లీలకు రావాలని కోరుకున్నానని తెలిపారు. కానీ ప్రతిపక్షాలు మాత్రం అధికారం తమ కుటుంబాలకే పరిమితం కావాలని కోరుకుంటున్నాయని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్లపై తమ పోరాటం ముగిసిపోలేదని, చట్టాన్ని అమలు చేసే వరకు పోరాడుతూనే ఉంటామన్నారు.

----

# పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెంపు

## దేశవ్యాప్తంగా కొరతపై పుకార్లు -పుకార్లను ఖండించిన కేంద్రం

## అలాంటి ఆలోచన లేదని స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.**

నేడు బెంగాల్ ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతారంటూ వస్తున్న పుకరా÷–లను కేంద్రం తోసిపుచ్చింది. అయితే అలాంటిదేమీ లేదని వినియోగదారులకు హామీ ఇచ్చింది. పశ్చిమబెంగాల్ పోలింగ్ ఈనెల 29న పూర్తి కాగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెరగనున్నాయంటూ వస్తున్న ఊహాగానాలను కేంద్రం కొట్టివేసింది. అలాంటి ఆలోచన ఏదీ లేదని వివరణ ఇచ్చింది. పశ్చిమాసియాలో ఘర్షణలతో గత రెండు నెలలుగా క్రూడాయిల్ ధరలు 50 శాతం పెరిగాయి. అయినప్పటికే రికార్డు స్థాయిలో గత నాలుగేళ్లుగా రిటైల్ పెట్రోల్, డిజిల్ ధరల్లో ఎలాంటి మార్పు చోటుచేసుకోలేదు. పశ్చిమాసియాలో తలెత్తిన ఘర్షణల కారణంగా చమురు ఉత్పత్తి ధరలు, పంప్ ధరల మధ్య వ్యత్యాసం పెరగింది. దీంతో ఇంధనం రిటైలర్లు ప్రతిరోజూ రూ.2,400 కోట్ల మేర నష్టాలను చవిచూస్తున్నారని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారంతో పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పూర్తికాగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం అనివార్యమని బలంగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

దీనిపై పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ మాట్లాడుతూ, పెట్రోలో, డీజిల్ ధరలు పెంచే ప్రతిపాదన ఏదీ లేదని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో 'ప్యానిక్ బైయింగ్' జరుగుతున్నట్టు తెలుస్తోందని, ఆయా ప్రాంతాల్లో పరిస్థితి గురించి రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతర సంప్రదింపులు జరుపుతున్నామని, రిటైల్ ఔట్‌లెట్స్‌ను మానిటర్ చేస్తున్నామని, అవసరమైన సరఫరాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని, స్టాక్ అందుబాటులో ఉండేలా చూస్తున్నామని, ఎలాంటి డ్రైఔట్‌లు లేవని చెప్పారు. 'తగినన్ని ఎల్‌పీజీ, పెట్రోల్, డీజిల్ సరఫరాలు మావద్ద ఉన్నయి. ధరలు కూడా నిలకడగా ఉన్నాయి. రేట్లలో ఎలాంటి పెరుగుదల లేదు' అని వివరించారు. వదంతులు నమ్మవద్దని కోరారు.

---------

# ఆంధ్రాలో కొలిక్కి వచ్చిన పెట్రో సమస్య

## సరఫరా యధావిధిగా ఉన్నట్లు ప్రకటన




**అమరావతి,ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.**

ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని రోజులుగా ఎదురైన పెట్రోల్, డీజిల్ కొరత సమస్య క్రమంగా తగ్గుముఖం పట్టింది. మంగళవారం సాయంత్రం 7 గంటల సమయానికి రాష్ట్రంలోని సుమారు 90 శాతం పెట్రోల్ బంకుల్లో సాధారణ పరిస్థితులు నెలకొన్నట్లు అధికారులు వెల్లడించారు. సరఫరా మెరుగుపడటంతో పెట్రోల్ బంకుల వద్ద రద్దీ భారీగా తగ్గిపోయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సమస్యను అధికారులు నిరంతరం పర్యవేక్షించారు. ఇంధన సరఫరాను వేగవంతం చేయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఈరోజు సాయంత్రం 6 గంటల వరకు వినియోగదారులకు 5,373 కిలోలీటర్ల పెట్రోల్, 8,777 కిలోలీటర్ల డీజిల్ సరఫరా చేసినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఇదే రోజు స్టాక్ పాయింట్ల నుంచి పెట్రోల్ బంకులకు 10,402 కిలోలీటర్ల పెట్రోల్, 17,805 కిలోలీటర్ల డీజిల్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈరోజు అర్ధరాత్రి నుంచి రేపు ఉదయం వరకూ ఏపీలోని 100 శాతం బంకుల్లో పెట్రోల్, డీజిల్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుందని అధికారులు చెబుతున్నారు. పరిస్థితి మెరుగుపడటంతో అధికారులు, వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

----------

# హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

**హైదరాబాద్,ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.**

గంజాయి, డ్రగ్స్‌పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నా.. వీటి అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. మంగళవారం హైదరాబాద్ మహానగరంలో భారీ ఎత్తున డ్రగ్స్, విదేశీ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో భారీ ఎత్తున డ్రగ్స్‌ను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు పట్టుకున్నారు. స్టేషన్‌లో ఇద్దరు మహిళల నుంచి 11.4 కిలోల నిషేధిత అంఫెటమైన్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిద్దరినీ అరెస్ట్ చేసి.. విచారణ కోసం డీఆర్ఐ కార్యాలయానికి తరలించారు. స్వాధీనం చేసుకున్న ఈ డ్రగ్స్ విలువ రూ.11.40 కోట్లు ఉంటుందని డీఆర్ఐ అధికారులు తెలిపారు. సోమవారం బ్యాంకాక్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రయాణికుడి వద్ద నుంచి 6.5 కేజీల విదేశీ గంజాయిని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 2.15 కోట్ల ఉంటుందని తెలిపారు. డీఆర్ఐ అధికారులు ఇచ్చిన ముందస్తు సమాచారం మేరకు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో మాటు వేసి.. అతడిని పట్టుకున్నామని కస్టమ్స్ అధికారులు వివరించారు. ఎవరికీ అనుమానం రాకుండా లగేజ్ బ్యాగులో దాచి విదేశీ గంజాయిని తీసుకొచ్చినట్లు తెలిసింది. స్మగ్లర్‌పై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కస్టమ్స్ అధికారులు వెల్లడించారు.

# భూసేకరణలతో రైతుల గుండెల్లో రైళ్లు !

**ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.**
రాజధాని అమరావతికి ఇప్పటికే 32వేల ఎకరాలు సేకరించారు. మరో దశలో భూసేకరణకు సిద్ధం అవుతున్నారు. ఇప్పటి వరకు సేకరించిన భూములకు సంబంధించి రైతులకు సరైన పరిహారం దక్కలేదు. ప్లాట్లు కూడా దక్కలేదు. కౌలు కూడా అరకొరగా అందచేస్తున్నారు. అయినా రైతులు రాజధాని కోసం సర్వస్వం త్యాగం చేశారు. మరిన్ని భూములు సేకరించే ప్రయత్నంలో కొంత వ్యతిరేకత తప్పడం లేదు. మూడు పంటలు పండే, కృష్ణా పరివాహక భూములు ఇవ్వడం సాధ్యం కాదని అంటున్నారు. రైతులకు మంచి ధరలు ఇచ్చి కొనడంలో కూడా సర్కార్ మీనమేషాలు లెక్కిస్తోంది. గతంలో ఇచ్చిన భూముల రైతులకు పెద్దగా దక్కింది కూడా లేదు. ఇప్పుడది చాలదన్నట్టు 65వ నెంబరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా 189 కిలోమీటర్ల పొడవున 250 మీటర్ల వెడల్పుతో ఔటర్ రింగురోడ్డు ఒఆర్ఆర్ నిర్మాణం చేపట్టబోతున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో గుంటూరు, ఎన్టిఆర్, పల్నాడు, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో ప్రభావిత ప్రాంతాల రైతులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. ఎన్టిఆర్ జిల్లా పరిటాల నుండి ఇబ్రహీంపట్నం వరకూ కృష్ణానదికి సమీపంగా ఒఆర్ఆర్ నిర్మిస్తామంటూ అక్కడి భూయజమానులతో ఇటీవల అధికారులు చెప్పారు. దీంతో ఇప్పటికే మూడుసార్లు భూసేకరణ కింద భూమిని కోల్పోయామనీ, ప్రభుత్వానికి ఇంకెన్నిసార్లు భూములివ్వాలని రైతులు అభ్యంతరం తెలిపారు. మరోమారు భూసేకరణ



పిడుగు పడడంతో వారు ఆందోళనలో ఉన్నారు. దేశంలో అనేక ముఖ్య నగరాల్లో ఒఆర్ఆర్, జాతీయ రహదారులు 70 మీటర్ల వెడల్పుతో నిర్మించగా అమరావతి రింగురోడ్డును 250 మీటర్ల వెడల్పుతో నిర్మించే ప్రతిపాదన సరికాదు. రైతుల అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా కేంద్ర ప్రభుత్వ జాతీయ రహదారుల అథారిటీ (ఎన్హెచ్ఎఐ) డిపిఆర్ కూడా సిద్ధం చేసి, ముందుకు పోతుండడం రైతుల ప్రయోజనాలు దెబ్బతీయడమే. వారికి భూమికి భూమి ఇచ్చివుంటే సమస్యలు వచ్చి ఉండేవి కావు. రాజధాని నిర్మాణం, పట్టణాభివృద్ధి పేరిట రాష్ట్ర ప్రభుత్వం రైతులను తీవ్ర ఒత్తిళ్లకు గురిచేయడం సరైన పద్ధతికాదు. అమరావతి కోసం తొలి దశ పూలింగ్‌లో భూములిచ్చిన రైతులకు డెవలప్ చేసిన ప్లాట్లు ఇప్పటికీ ఇవ్వలేదు. భూ యజమానులకు కౌలు, పేదలకు పింఛన్లు సరిగా అందడం లేదు. ఇబ్బందులిలా వుండగానే ఏలినవారు రెండవ దశ, అనంతరం మరింత విస్తరించడానికి భూములు సమీకరిస్తామని ఊరూరా తిరుగుతుంటే అన్నదాతల గుండెలు అదురుతున్నాయి. అదేపనిగా వేల ఎకరాలు సేకరించడం వెనక రియల్ మోసం ఉందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తొలుత రాజధాని కోసం ప్రతిపాదించిన భూమితో సరిపెట్టుకోకుండా మరోమారు భూసేకరణకు దిగారు. ఇప్పుడు ఓఆర్ఆర్ ప్రతిపాదిస్తున్న మండలాలు, గ్రామాల పరిధిలో భూములు చాలా విలువైనవి. రైతులు, కూలీల జీవనం వాటిపైనే ఆధారపడి ఉంది. ఆ భూముల విలువ బహిరంగ మార్కెట్లో కోటి రూపాయల నుండి రెండుకోట్ల వరకూ ఉంటుంది. భూములు కోల్పోయే రైతులకు వ్యక్తిగతంగా నోటీసులు ఇవ్వకుండా కొన్ని గ్రామాల్లో సచివాలయాల ముందు భూముల సేకరణకు సంబంధించి సర్వే నెంబర్లు, ఎల్‌పి నెంబర్లు సేకరించే భూమి విస్తీర్ణం వంటి వివరాలతో నోటీసులు అతికించారు. ఇందులో ఏ రైతు భూమిని ఎంత విస్తీర్ణం ప్రభుత్వం సేకరించబోతోంది వంటి వివరాలు రైతుల వారీగా లేకపోవడంతో గందరగోళం నెలకొంది. ప్రభుత్వం పత్రికల్లో చేసిన ప్రకటన, సచివాలయాల్లో వేలాడదీసిన పత్రాలు పారదర్శకంగా లేకపోవడంతో రైతులు భయాందోళనల్లో ఉన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం గ్రామసభలు జరిపి సామాజిక ప్రభావ అంచనా వివరించి రైతులు, ప్రజల సమ్మతి పొందడం అవసరం. అటువంటి చట్టబద్ధమైన పక్రియ అమరావతి ఔటర్‌రింగు రోడ్డు ప్రతిపాదిత గ్రామాల్లో ఇప్పటి వరకూ ఎక్కడా చేపట్టకపోవడం ప్రభుత్వానికి తగదు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ఉన్న భూముల రేటుకు అనుగుణంగా ప్రభుత్వం పరిహారం ఇవ్వాలన్న రైతుల కోర్కె ఎంతో సమంజసమైనది. నయాయబద్ధమైనది కూడా. ఆ ప్రాంతం అభివృద్ధి చెందితే భూముల విలువలు ఎంతగానో పెరుగుతాయని భూ సమీకరణకు రైతులను అంగీకరింపజేయడానికి చెప్పిన ఏలికలు ఆ రైతులకు ఇప్పటి మార్కెట్ విలువనైనా పరిహారంగా చెల్లించలేదు. ఆర్ఆర్‌లో భూమి కోల్పోతున్న ఎన్టిఆర్ జిల్లాకు చెందిన 71 మంది రైతులు హైకోర్టును ఆశ్రయించారు. కొత్తగా జాతీయ రహదారి వేయాలనుకున్న ప్రాంతం కృష్ణానది బఫర్‌జోన్లో ఉందని, గతంలో వరదలు వచ్చిన సమయంలో పెద్దఎత్తున ముంపునకు గురయ్యాయని, నీటి ఒత్తిడి కూడా ఎన్టిఆర్ జిల్లావైపు ఉంటోందని, వరదలు వచ్చిన సమయంలో నష్టం ఎక్కువగా ఉండటంతోపాటు రోడ్డుకు దక్షిణభాగంలో ఉండే గ్రామాలన్నీ మునిగిపోతాయని ధర్మాసనం ఎదుట మొరపెట్టుకున్నారు. అన్నదాతల వాదనలను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన పూర్తి వివరాలు కోర్టుకు సమర్పించాలని ఆర్అండ్‌బి, జలవనరులు, ఎన్హెచ్ఎఐ అధికారులను ఆదేశించింది. అభివృద్ధి పేరిట భారీగా భూములు గుంజుకుంటున్న ప్రభుత్వం ఇప్పటికైనా విచక్షణతో వ్యవహరించడం అవసరం. ఒఆర్ఆర్ ను 70 మీటర్లకే పరిమితం చేయడం విజ్ఞతగా ఉంటుంది. భూమి కోల్పోయే రైతులను, నష్టపోయే ప్రజలను భాగస్వాములను చేసి వారి ఆమోదంతోనే ముందుకు వెళ్లడం అన్ని విధాలా మంచిది. అలాగే భూములు కావాల్సి వచ్చినప్పుడు బహిరంగ మార్కెట్ ధరలు చెల్లించి సేకరించడం అవసరం. అంతేగానీ రైతులను మభ్య పెట్టి, వారిని కూలీలుగా దిగజార్చే చర్యలు మాత్రం సహించరానివి.

------------

## సిక్కిం ఆవిర్భావ దినోత్సవం

# పిల్లలతో కలసి ఫుట్‌బాల్ ఆడిన ప్రధాని

**న్యూఢిల్లీఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.** నరేంద్ర మోదీ సిక్కిం రాష్ట్ర రాజధాని గ్యాంగ్‌టక్‌లో సందడి చేశారు. యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడుతూ ఉల్లాసంగా గడిపారు. సిక్కిం రాష్ట్ర అవతరణ జరిగి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు జరుగుతున్నాయి. మంగళవారం జరగబోయే ముగింపు వేడుకల కోసం ప్రధాని గ్యాంగ్‌టక్ చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫుట్‌బాల్ ఆడారు. సిక్కిం 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్రంలో పర్యటిస్తున్న ప్రధాని మంగళవారం ఉదయం అక్కడి క్రీడాకారులతో కలిసి సరదాగా ఫుట్‌బాల్ ఆడారు. ఈ ఆటకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. గ్యాంగ్‌టక్‌లో యువ మిత్రులతో కలిసి ఆడడం చాలా ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ప్రధాని స్పోర్ట్స్ దుస్తుల్లో పిల్లలతో కలిసి ఆనందంగా ఫుట్‌బాల్ ఆడుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సిక్కిం 50వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ముగింపు కార్యక్రమానికి మోదీ హాజరై.. రూ.4,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించారు. ఆ రాష్ట్రం భారత యూనియన్‌లో చేరి 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని





నిర్వహించారు. అనంతరం రోడ్‌షోలో పాల్గొన్నారు.

అధికారిక కార్యక్రమాలకు ముందు గ్యాంగ్‌టక్‌లో యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలు, వీడియోలను ప్రధాని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకోవడంతో అవి వేగంగా వైరల్ అయ్యాయి. యువతతో కలిసి క్రీడల్లో పాల్గొనడం తనకు ప్రత్యేక అనుభూతినిచ్చిందని ప్రధాని పేర్కొన్నారు. 'గ్యాంగ్‌టక్‌లో ఉదయం యువ స్నేహితులతో కలిసి ఫుట్‌బాల్ ఆడడం చాలా ఎనర్జీ ఇచ్చిందని మోదీ పేర్కొన్నారు. కాగా, సిక్కింలో ప్రధాని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయబోతున్నారు. సిక్కింలో రహదారుల కనెక్టివిటీ, ఆరోగ్యం, టూరిజం, విద్య, నగర అభివృద్ధి సహా వివిధ రంగాల్లో రూ.4,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించనున్నారు.

# వివాదంలో అషురెడ్డి వ్యవహారం

### పెళ్లిపేరుతో ధర్మేంద్ర నుంచి రూ. 9.83 కోట్లు వసూళ్లు

### ధర్మేంద్ర కుటుంబం ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు

### హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన అషురెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.**
బిగ్ బాస్ ఫేమ్, ప్రముఖ సినీనటి అషురెడ్డి చుట్టూ వివాదాలు ముదురుతున్నాయి. పెళ్లి పేరుతో తనను, తన కుటుంబాన్ని నమ్మించి దాదాపు రూ. 9.83 కోట్లు మోసం చేసిందంటూ బాధితుడు ధర్మేంద్ర కుటుంబం ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఆమెపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ అషురెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. బాధితుడు ధర్మేంద్ర తండ్రి సత్యనారాయణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం ఈ కేసులోని ప్రధానాంశాలు ఇలా ఉన్నాయి. అషురెడ్డి, ధర్మేంద్ర వివాహం చేసుకోవాలని అనుకున్నారని వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో ప్రముఖ జ్యోతిష్కుడు వేణుస్వామి వద్దకు వెళ్లి ఇరు కుటుంబాలు జాతకాలు కూడా చూపించాయని ప్రచారం జరుగుతోంది. పెళ్లి సాకుతో అషురెడ్డి తన వద్ద నుంచి సుమారు రూ. 9.83 కోట్లు వసూలు



చేసిందని ధర్మేంద్ర ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, ఆమె సోదరి దివ్యారెడ్డికి కూడా రూ. 50 లక్షలు ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పెళ్లికి అన్ని సిద్ధమవుతున్న తరుణంలో అషురెడ్డి అకస్మాత్తుగా ధర్మేంద్రను వివాహం చేసుకోవడానికి నిరాకరించినట్లు సమాచారం. అషురెడ్డి తనను మానసికంగా, ఆర్థికంగా వేధించిందని బాధితుడు ధర్మేంద్ర పేర్కొన్నారు. అషురెడ్డి అవసరాల కోసం తాను పలు బ్యాంకుల నుంచి లోన్‌లు తీసుకుని మరీ ఖర్చు చేశానని తెలిపారు. ఇప్పుడు ఆ లోన్‌లు తీర్చలేక ఇబ్బంది పడుతున్నానని ధర్మేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే, తనపై తిరిగి కేసు పెడతానని లేదా ఆత్మహత్య చేసుకుంటానని అషురెడ్డి బెదిరిస్తోందని ఆయన ఫిర్యాదులో తెలిపారు. తన బాయ్‌ఫ్రెండ్ జయంత్‌తో కలిసి అషురెడ్డి ఈ డ్రామా ఆడిందని, తనను మోసం చేసిందని బాధితుడు వాపోతున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు అషురెడ్డి కుటుంబంపై పోలీసులు కఠినమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నేరానికి పాల్పడటం వంటి సెక్షన్ల కింద నాన్ బెయిలబుల్ కేసు నమోదైంది. అయితే తనపై వస్తున్న ఆరోపణలను అషురెడ్డి తోసిపుచ్చారు. ఈ మేరకు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. కనీసం తన వెర్షన్ తీసుకోకుండానే పోలీసులు ఏకపక్షంగా కేసు నమోదు చేశారని ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. తనపై నమోదైన కేసులో వాస్తవం లేదని, కాబట్టి ఆ కేసును వెంటనే కొట్టివేయాలని ఆమె కోర్టును వేడుకున్నారు. ఈ కేసు ఇప్పుడు న్యాయస్థానం పరిధిలో ఉంది. రెండు నెలల క్రితమే ఫిర్యాదు చేసినా, ఇప్పుడు ఈ వ్యవహారం వెలుగులోకి రావడం చర్చనీయాంశమైంది. అషురెడ్డి పిటిషన్‌పై హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# ఇండోనేషియాలో రెండు రైళ్లు ఢీ


### 14మంది మహిళల దుర్మరణం

**జకార్తా,ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.** ఇండోనేషియాలో రెండు రైళ్లు ఢీకొన్న ఘటనలో 14 మంది మృతిచెందగా, 84 మంది గాయపడ్డారు. దేశ రాజధాని జకార్తా శివారులో ఉన్న బెకాసి వద్ద ఈ ప్రమాదం జరిగింది. శిథిలాల కింద చిక్కుకున్న వారిని తొలగించే ప్రయత్నం జరుగుతుందని రైల్వే అధికారులు చెప్పారు. ఓ కమ్యూటర్ ట్రైన్‌తో పాటు లాంగ్ డిస్టాన్స్ రైలు సోమవారం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 14కు చేరుకున్నట్లు ఇండోనేషియా రైల్వే శాఖ అధికారులు తెలిపారు. గాలింపు పక్రియ ముగిసినట్లు రెస్క్యూ ఏజెన్సీ అధికారులు తెలిపారు. రైల్వే బోగీలు నుజ్జు నుజ్జు అయ్యాయని, వాటిల్లో చిక్కుకున్న వారిని తొలగించడం పెద్ద సమస్యగా మారిందన్నారు. రైలుకు చెందిన మహిళా బోగీ దెబ్బతిన్నదని, బాధితుల్లో అందరూ మహిళలే ఉన్నట్లు అధికారులు తెలిపారు. బోగీల్లో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీసేందుకు ఇనుపకడ్డీలను గ్రైండర్లతో కట్ చేశారు. స్థానికంగా తిరిగే లోకల్ కమ్యూటర్ రైలు తొలుత ఓ ట్యాక్సీ ఢీకొన్నదని, ఆ తర్వాత అది మళ్లీ దూరం వెళ్లే మరో రైలును ఢీకొన్నట్లు బాబీ తెలిపారు.

# కాలువలకు మరమ్మత్తులు

### తెలుగుగంగ ద్వారా కృష్ణాజలాలు నిలివివేత

**చిత్తూరు,ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.**
తెలుగు గంగ ప్రాజెక్టు కింద చెన్నైకి సరఫరా చేస్తున్న కృష్ణా జలాలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ఆంధ్రరాష్ట్రంలోని కృష్ణానది నుంచి తెలుగుగంగ కాలువ ద్వారా విడుదల చేస్తున్న నీటిని ఏపీ సరిహద్దు ప్రాంతమైన కండలేరులో నిల్వవుంచుతారు. అక్కడి నుండి తెలుగుగంగ కాలువ ద్వారా



తిరువళ్లూరు జిల్లాలోని పూండి రిజర్వాయర్‌కు మళ్లిస్తారు. ప్రస్తుతం కండలేరు–పూండి మధ్య తెలుగుగంగ ప్రాజెక్టులో ఏపీ ప్రభుత్వం చేపట్టిన మరమ్మతుల కారణంగా కృష్ణాజలాల సరఫరాను తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు ప్రకటించారు. మరమ్మతులు ఈ నెలాఖరుకు పూర్తిచేశాక మే 1వ తేదీ నుంచి యథావిధిగా కృష్ణాజలాలను సరఫరా చేయనున్నట్లు ఏపీ అధికారులు హామీ ఇచ్చినట్లు రాష్ట్ర నీటిపారుదలశాఖ తెలిపింది. ఇదిలాఉండగా, నగరవాసులదాహార్తిని తీరుస్తున్న పూండి, చెంబరంబాక్కం, పుళల్, షోళవరం, కన్నన్‌కోట, తేర్వైకండిగై రిజర్వాయర్లలో ప్రస్తుతం 7,966 మిలియన్ ఘనపుటడుగుల నీటిని నిల్వవుంచినట్లు తెలిపారు. గత ఏడాది ఇదే రోజుకు నిల్వవుంచిన నీటిమట్టం కంటే 36 మిలియన్ ఘనపుటడుగులు తక్కువని, ఈ వేసవి సీజన్‌లో తాగునీటి కొరత ఉండదని అధికారులు స్పష్టం చేశారు.

----------

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



**హైదరాబాద్ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.** డాలర్ కాస్త బలపడడం, గ్లోబల్ మార్కెట్‌లో డిమాండ్ తగ్గడం వంటి కారణాలతో మంగళవారం బంగారం ధర తగ్గుదల నమోదు చేసింది. భౌగోళిక, అంతర్జాతీయ రాజకీయ కారణాలతో కాస్త హెచ్చుతగ్గులకు లోనవుతోంది. మంగళవారం ఉదయం పది గంటల సమయంలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.710 మేర తగ్గుదల నమోదు చేసింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,53,000గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,40,250గా ఉంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.650 మేర తగ్గింది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,53,150గా, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,40,400గా ఉంది. మరోవైపు వెండి ధరలు కూడా తగ్గుదలను నమోదు చేశాయి. కిలోకు 4 వేల రూపాయల మేర తగ్గాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2.65 లక్షలుగా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2.6 లక్షలుగా ఉంది. అలాగే చెన్నైలో కిలో వెండి ధర రూ.2.65 లక్షలుగా, బెంగళూరులో రూ.2.60 లక్షలుగా ఉంది.

# జలధార జలహారతి కార్యక్రమం కింద ఉప కాలువ పునరుద్ధరణ పనులకు శ్రీకారం

**కలెక్టర్ జి. రాజకుమారి ఆమోదంతో అబ్బిపురంలో కాలువ పునరుద్ధరణకు శ్రీకారం**

**జలధారజలహారతి కింద సాగునీటి సదుపాయాలకు బలమైన అడుగు**

**పూర్తయితే 94 ఎకరాలకు నీరుడ రైతుల పొలాలు పచ్చదనం వైపు**




**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్):** మహానంది మండలంలోని అబ్బిపురం గ్రామంలో "జలధార – జలహారతి" కార్యక్రమం కింద ఉప కాలువ పునరుద్ధరణ పనులు వారం రోజుల క్రితం ప్రారంభమయ్యాయి. సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన ఈ కాలువను పునరుద్ధరించాలనే రైతుల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఈ పనులకు పరిపాలనా అనుమతి మంజూరు చేశారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, సాగునీటి కొరత కారణంగా పంటలు దెబ్బతింటున్న విషయాన్ని గుర్తించిన కలెక్టర్ గారు, ఈ కాలువ పునరుద్ధరణ అత్యవసరమని భావించి వెంటనే చర్యలు తీసుకున్నారు. ఆమె ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి పనులను ప్రారంభించారు. ఈ చర్యలతో గ్రామ రైతుల్లో నమ్మకం పెరిగి, త్వరలోనే తమ పొలాలకు నీరు అందుతుందనే ఆశాభావం నెలకొంది. మందా రామకృష్ణ గారి పొలం నుండి ఈర్ల సునిత గారి పొలం వరకు సాగుతున్న ఈ పనులు రూ. 2,31,966 వ్యయంతో చేపడుతున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 730 మ్యాండేస్ ఉపాధి కల్పించబడుతోంది. పనులు పూర్తయిన తర్వాత తెలుగుగంగ కాలువ 9వ బ్లాక్ నుండి నీరు సాఫీగా ఈ కాలువలో ప్రవహించేలా చర్యలు చేపడుతున్నారు. ఈ కాలువ ద్వారా ముందుగా బుక్కాపురం గ్రామంలోని బొల్లవానికుంటకు నీరు చేరి, అక్కడి నుండి నంద్యాల మండలం ఎ. కోడూరు గ్రామం వరకు సాగునీరు అందనుంది. సుమారు 5 ఎకరాల విస్తీర్ణం గల బొల్లవానికుంట కూడా నిండిపోవడం వల్ల పరిసర ప్రాంతాలకు అదనపు ప్రయోజనం కలుగనుంది. ఈ పనులు పూర్తయితే దాదాపు 32 మంది రైతులకు చెందిన 94 ఎకరాల భూమికి సాగునీరు అందుతుంది. ఇప్పటి వరకు వర్షాలపై ఆధారపడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఇది గొప్ప ఊరటనివ్వనుంది. కాలువలో నీరు ప్రవహించడం ప్రారంభమైతే, రైతుల పొలాలు పచ్చగా కళకళలాడుతూ మంచి దిగుబడులు అందించనున్నాయి. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారి ముందుచూపు, సమయోచిత నిర్ణయం వల్ల ఈ పనులు ప్రారంభమవడం గ్రామాభివృద్ధికి కీలకంగా మారింది. "జలధార – జలహారతి" కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి వనరులు మెరుగుపడుతూ రైతుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువస్తున్నాయి. అబ్బిపురం గ్రామానికి చెందిన రైతు బాలుస్వామి మాట్లాడుతూ, తమ గ్రామంలో చేపడుతున్న తెలుగు గంగ కాలువ పూడికతీత పనులు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా 9వ బ్లాక్ పరిధిలో జరుగుతున్న ఈ పనుల వల్ల వర్షపు నీరు ఎలాంటి అడ్డంకులు లేకుండా సజావుగా కాలువ గుండా ప్రవహించి 'గొల్లవాని కుంట'లో చేరుతుందని ఆయన పేర్కొన్నారు. దీంతో సాగులో ఉన్న పంటలకు నీటి ముంపు ప్రమాదం తగ్గి, రైతులకు భద్రత కలుగుతోందని అన్నారు. అలాగే ఈ పనుల ద్వారా గ్రామంలోని కూలీలకు ఉపాధి అవకాశాలు కలగడం ఆనందకరమని, గత పది రోజులుగా పనులు నిరంతరంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. మొత్తంగా, ఈ పూడికతీత పనులు గ్రామ వ్యవసాయానికి రక్షణగా నిలిచేలా ఉండటమే కాకుండా, గ్రామ ప్రజలకు ఆర్థికంగా కూడా మేలు చేస్తున్నాయని పాలు స్వామి అభిప్రాయపడ్డారు



# నంద్యాలలో రసాయన విపత్తు మాక్ డ్రిల్‌కు సన్నాహాలు

**ఏప్రిల్ 30న ఉడుమాల్ పురంలో ఆఫ్-సైట్ డ్రిల్ నిర్వహణ -జిల్లా కలెక్టర్ ఆదేశాలతో విభాగాల సమన్వయం**








**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 28 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లాలో రసాయన విపత్తులపై అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఈ నెల 30 వ తేదీన ఆఫ్–సైట్ మాక్ డ్రిల్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అమరావతి నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ రాము నాయక్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఈ మాక్ డ్రిల్ నంద్యాల పట్టణానికి సమీపంలోని ఉడుమాలపురం గ్రామంలో ఉన్న ఎస్.పి.వై. ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రాంగణంలో జరుగనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ, జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రసాయన విపత్తు మాక్ డ్రిల్లులలో భాగంగా ఈ కార్యక్రమం చేపడుతున్నారు. ఈ మాక్ డ్రిల్‌లో భాగంగా పరిశ్రమలో ప్రమాదవశాత్తు ఇథనాల్ లీక్ అయి అగ్ని ప్రమాదం సంభవించినట్లుగా ఊహించి అత్యవసర చర్యలు చేపడతారు. అటువంటి పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో ఫైర్, మెడికల్, ఫ్యాక్టరీలు, కాలుష్య నియంత్రణ, పోలీసు, రెవెన్యూ, రవాణా, రాష్ట్ర విపత్తు స్పందన దళం తదితర శాఖల అధికారులు సమన్వయంతో కార్యాచరణను ప్రదర్శిస్తారు. రసాయన విపత్తుల సమయంలో అధికారుల సంసిద్ధతను అంచనా వేయడం, పరిశ్రమ పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు పాటించాల్సిన భద్రతా చర్యలపై అవగాహన కల్పించడం ఈ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఇది కేవలం అత్యవసర పరిస్థితులపై ముందస్తు సిద్ధత కోసం నిర్వహించే సాధన కార్యక్రమం మాత్రమేనని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# పార్టీలకు అతీతంగా ఇసుక అక్రమ రవాణా

**చీకట్లో ఆగని ఇసుక దందా**

**అధికార పార్టీ ట్రాక్టర్ కు 15 వేలు, ప్రతిపక్ష పార్టీ ట్రాక్టర్ కు 30 వేలు**

**మామూళ్ళు మత్తులో అధికారులు**

**ప్రభుత్వ ఆదాయానికి గండి**

**కొత్తగా బాధ్యతలు చేపట్టిన సీఐ అక్రమ ఇసుక రవాణాను అరికట్టగలరా?**

**పట్టించుకొని పోలీసు, రెవెన్యూ అధికారులు అధికారులు**




**మంత్రాలయం, ఏప్రిల్, 28,(రిపబ్లిక్ న్యూస్ ):** నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం తుంగభద్ర నది నుండి చీకటిలో ఇసుక ఆక్రమంగా తరలిస్తున్న అడిగినాదుడే కరువయ్యాడు. రాత్రి వేళల్లో ఇసుక అక్రమంగా తరలించి ప్రభుత్వానికి భారీగా గండి కొడుతూ తమ జేబులను నింపుకుంటున్నారు రోజుకు పదుల సంఖ్యలో ట్రాక్టర్లు అక్రమంగా తుంగభద్ర నదిని తోడేస్తున్న అధికారుల్లో చలనం లేకుండా పోయిందని ప్రజలు చీదరించుకుంటున్నారు. రాత్రి 9 గంటల తర్వాత ట్రాక్టర్లు నదిలోని ఇసుకను ఆక్రమంగా తోడేస్తూ, ఉదయం ఆరు గంటలవరకు ఇసుకను ఆక్రమంగా తరలిస్తున్నారు. నిఘా పెట్టాల్సిన అధికారులు ఆమ్యామ్యాలకు అలవాటు పడి మిన్నకుండిపోతున్నట్లు ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.వేసవి కాలం కావడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్న కూడా ఇసుక అక్రమ రవాణాను అధికారులు అరికట్టలేకపోతున్నారు. పార్టీలకు అతీతంగా ఇరు పార్టీలు ఇసుకను తోడుకుంటున్నారు. అరికట్టాల్సిన అధికారులే మౌనం వహించడం వెనుక అర్థమేమిటో వారికే తెలియాలి. కొత్తగా బాధ్యతలు చేపట్టిన సీఐ ఈ అక్రమ రవాణాను అరికట్టాల్సిన బాధ్యత ఉందని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.




# ఉత్తరాంధ్రలో రూ.2 వేల కోట్లతో 11 కీలక ప్రాజెక్టులు

**2.69 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు లక్ష్యంగా పనులు**

**రెండేళ్లలో పూర్తి చేసేలా ప్రణాళికలు: మంత్రి నిమ్మల**



**అమరావతి,ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.** రానున్న రెండేళ్లలో ఉత్తరాంధ్రలో రూ. 2 వేల కోట్లతో 11 కీలక ప్రాజెక్టులు పూర్తి చేయాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు లక్ష్యంగా నిర్దేశించుకున్నారని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. కీలకమైన 11 ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా ఉత్తరాంధ్రలో 2.69 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుతో పాటు 2.49 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యమౌతుందని చెప్పారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తీసుకురావడంతో పాటు, కరువు ప్రాంతాలకు ప్రయోజనం కలిగించే ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన వివరించారు. మంగళవారం అమరావతిలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై ఆ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. వంశధార ట్రిబ్యునల్ 2021 తీర్పును గెజిట్‌లో చేరుస్తూ నోటిఫికేషన్ ఇవ్వడంలో సీఎం చంద్రబాబు కృషి ఫలించిందని పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్‌తో శ్రీకాకుళం జిల్లాలోని నేరడి బ్యారేజ్ నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయని చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని మండిపడ్డారు. ఈ సమీక్షా సమావేశంలో నీటి పారుదల సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తితోపాటు ఉత్తరాంధ్రలోని నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్దిని చూసి ఓర్వలేక వైసిపి విమర్శలు

**గూగుల్‌కు శంకుస్థాపన వేళ విపరీత ప్రచారాలు**

**తమ పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వారే విమర్శలా**

**వైసిపి తీరుపై మండిపడ్డ మంత్రి పార్థసారథి**

**మచిలీపట్నం,ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.** పెట్రోల్, డీజిల్ సమస్యపై వైసీపీ భయాందోళన పరిస్థితులు సృష్టిస్తోందని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కె.పార్థసారథి మండిపడ్డారు. మధ్యాహ్నం మూడు గంటలకల్లా రాష్ట్రంలో కొరత ఉన్న 75 శాతం బంకుల్లో ఆయిల్ సరఫరా చేశామన్నారు. బుధవారానికి పరిస్థితి పూర్తిగా అదుపులోకి వస్తుందని చెప్పారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ సమస్యలపై కృష్ణా జిల్లా మొవ్వ మండలం కారకంపాడులో మంత్రి కొలుసు పార్థసారథి స్పందించారు. అంతర్జాతీయ గూగుల్ సంస్థ విశాఖపట్నంలో శంకుస్థాపన జరుగుతున్న వేళ.. అది చూసి ఓర్వలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు వైసీపీ శాయశక్తులా కృషి చేస్తోందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏం పరిశ్రమలు తెస్తున్నారంటూ వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారని మంత్రి పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి రూ. 9 లక్షల కోట్ల పెట్టుబడులతో పాటు పలు పరిశ్రమలకు శంకుస్థాపనలు జరిగాయని.. ఇవన్నీ కనిపించడం లేదా? అంటూ వైసీపీ నేతలకు ఈ సందర్భంగా మంత్రి చురకలంటించారు. దేశంలో 25 శాతం పెట్టుబడులు మనరే వస్తున్నాయని వివరించారు. 2019–24లో ఎంత మంది పారిశ్రామికవేత్తలు రాష్ట్రం నుంచి పారిపోయారో మీరు మర్చిపోయారా? అంటూ వైసీపీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ప్రతిపక్షమే ఒక పెద్ద దౌర్భాగ్యంగా తయారైందని మండిపడ్డారు. వారికి చట్ట సభల్లో ప్రశ్నించే ధైర్యం లేదన్నారు. వైసీపీ కావాలనే పానిక్ సిట్యువేషన్ సృష్టిస్తోందని ఆరోపించారు. దీంతో ప్రజలు భయపడి పెట్రోల్, డీజిల్ అధికంగా కొనుగోలు చేస్తున్నారన్నారు. పెట్రోల్, డీజిల్ సమస్యపై సీఎం చంద్రబాబు నాయుడు రోజూ సమీక్షిస్తున్నారని మంత్రి పార్థసారథి గుర్తు చేశారు. రైతులకు 6 నెలల్లో ఇవ్వలేని నగదును తాము 48 గంటల్లో ఇచ్చామని ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి గుర్తు చేశారు. మొక్కజొన్న రైతుల సమస్యలపై కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. పొగాకు, కోకో, మామిడి రైతులకు నష్టం రాకుండా మద్దతు ధర చెల్లిస్తున్నామన్నారు. ధరల స్థిరీకరణకు రూ.800 కోట్లు చెల్లించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. రైతాంగ వ్యవస్థలను చిన్నాభిన్నం చేసి.. ప్రస్తుతం ముసలి కన్నీరు కారుస్తున్నారంటూ వైసీపీ నేతల వైఖరిని మంత్రి పార్థసారథి ఎండగట్టారు. ప్రగల్బాలు మాని.. చిత్తశుద్ధి ఉంటే వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియజేయాలని వైసీపీ నేతలకు మంత్రి పార్థసారథి సూచించారు.

---------------

# శ్రీవారిని దర్శించుకన్న ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్

**దర్శనానంతరం పండితుల వేదాశీర్వచనం**




**తిరుమల,ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.** భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో పాటు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, సీవీఎస్ఓ మురళీకృష్ణ, టిటిడి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి, అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఉపరాష్ట్రపతి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత వకుళామాత, విమాన వేంకటేశ్వరస్వామి, భాష్యకార్ల సన్నిధి, యోగా నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో భారత ఉపరాష్ట్రపతికి పండితులు వేదాశీర్వచనం చేయగా.. తితిదే ఛైర్మన్, ఈవో స్వామి వారి చిత్ర పటాన్ని, తీర్థప్రసాదాలను అందించారు. సోమవారం విశాఖ ఆంధ్రావర్సిటీ శతాబ్ది ఉత్సవాల్లో ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు. అక్కడి నుంచి నేరుగా ఇక్కడికి చేరుకున్నారు. ఆయనకు స్థానిక నేతలు, అధికారులు స్వాగతం పలికారు.

# ఇంధన కొరత వెనుక ప్రభుత్వ హస్తం

**అమరావతి పనులకు ప్రత్యేకంగా పెట్రోల్, డీజిల్ కోరడం చట్టవిరుద్ధం: సజ్జల రామకృష్ణారెడ్డి**

**ఇంధనాన్ని అమరావతికి మళ్లించడం వల్లే రాష్ట్రంలో కొరత ఏర్పడిందని ఆరోపణ**

**రాష్ట్రాన్ని చంద్రబాబు 20 ఏళ్లు వెనక్కి తీసుకెళుతున్నారని విమర్శ**



**అమరావతి,ఏప్రిల్ 28 రిపబ్లిక్ న్యూస్.** ఏపీలో పెట్రోల్, డీజిల్ సంక్షోభంపై వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ కొరత వెనుక కూటమి ప్రభుత్వ హస్తం ఉందని ఆరోపించారు. రాష్ట్రంలో గత నాలుగైదు రోజులుగా ప్రజలు ఇంధనం కోసం అల్లాడుతుంటే ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ప్రశ్నించారు. పొరుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నప్పటికీ అక్కడ లేని ఇబ్బందులు.... కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే ఎందుకు వస్తున్నాయని ఆయన నిలదీశారు.ముఖ్యంగా సివిల్ సప్లై కమిషనర్ రాసిన ఒక లేఖను సజ్జల ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఏప్రిల్ 24న ఆయిల్ కంపెనీలకు రాసిన లేఖలో, అమరావతి పనుల కోసం ప్రత్యేకంగా పెట్రోల్, డీజిల్ కేటాయించాలని కోరడం చట్టవిరుద్ధమని ఆయన మండిపడ్డారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం కూడా స్పందిస్తూ ఆ ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని సూచించిందని అన్నారు. రాజధాని పనుల పేరుతో సామాన్య ప్రజలకు అందాల్సిన ఇంధనాన్ని మళ్లించడం వల్లే ఈ కృత్రిమ కొరత ఏర్పడిందని సజ్జల విమర్శించారు.

చంద్రబాబు రాష్ట్రాన్ని మరో 20 ఏళ్లు వెనక్కి తీసుకెళుతున్నారని, కనీసం డీజిల్ కూడా సరఫరా చేయలేని ప్రభుత్వం ఇక పరిశ్రమలను ఏం తీసుకువస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజల్లో భయాందోళనలు సృష్టించి, తద్వారా పానిక్ బయింగ్‌కు దారితీసేలా ప్రభుత్వమే ఈ కృత్రిమ సంక్షోభాన్ని సృష్టించిందని సజ్జల ధ్వజమెత్తారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com